




18
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 18 సెప్టెంబర్ 2024 : పేజీలు 8







# నిషేధిత భూమిలో నిర్మాణాలా?

**గత కలెక్టర్ హయాంలో కబ్జాకు అధికార ముద్ర**

**అన్నమయ్య థీం పార్కు పక్కనే ఉన్న 50 కోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం**

**నడుస్తున్న కాలేజీలు, కొనసాగుతున్న కళ్యాణ మండపం పనులు**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజంపేట మండలం బోయినపల్లెలో జాతీయ రహదారిని ఆనుకుని 108 అడుగుల అన్నమాచార్యుని విగ్రహం ఉన్న థీం పార్కు పక్కన అత్యంత విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిపోయింది. ఇందుకు గత ఏడాది కలెక్టరుగా ఉంటూ అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిపోయిన పీఎస్ గిరీషా తన సంపూర్ణ సహకారం










అందించారు. మన్నూరు రెవెన్యూ గ్రామంలో 53వ సర్వే నెంబరులో ఉన్న ఈ భూమి ఆర్.హెచ్. ప్రకారం ఆయకట్టు బంజరు, ఆర్.ఎస్.ఆర్. ప్రకారం పట్టా భూమి, చుట్టుపక్కల వారి అవగాహన మేరకు ప్రభుత్వ భూమి. రెవెన్యూ రికార్డుల ప్రకారం టీటీడీ భూమి. కబ్జాదారుల ప్రకారం ఏపీఐఐసీ భూమి. ఏది ఏమైనా ఈ సర్వే నెంబర్ చాలా ఏళ్లుగా నిషేధిత భూముల జాబితా లో(22ఏ) ఉంది. దీని విస్తీర్ణం 15.35 ఎకరాలు.

**మొత్తం ఎనిమిది ఎకరాలకు పైగా కబ్జా**

థీం పార్కుతోపాటు అన్నమాచార్య వ్యవసాయ కళాశాల, డిగ్రీ కళాశాల కూడా ఇందులోనే ఉన్నాయి. ఇవన్నీపోనూ 5 ఎకరాల దాకా ఖాళీ స్థలం ఉంది. అక్కడే ఓ పెద్ద భవంతి కడుతున్నారు. అది కళ్యాణ మండపం కోసం అనే విషయం బయటకు పొక్కింది. ఆ భూమి టీటీడీ

7లో

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి**

రామాపురం మేజర్ న్యూస్ : గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రం నుండి మూడు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో అన్ని శాఖల అధికారులు కలిసి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కుడలిలో మనవహారం ఏర్పాటు చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

**ఎం.పి., ఎమ్మెల్యేలకు అభినందన సభ**





మైదుకూరు,మేజర్న్యూస్: మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డు లోని ఎస్సివిఎస్ఆర్ కళ్యాణమండపంలో పుట్టాకు అభినందన సభ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్కు ఆయన కుమారుడు ఏలూరు ఎం.పి. పుట్టా మహేష్ కుమార్ యాదవ్కు గజమాలలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి. మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గానికి ఆదివారం సాయంత్రం రాగా అప్పటి నుండి సోమవారం ఇప్పటి వరకు వీధి వీధిన, పల్లెపల్లెన నీరాజనాలు పలికారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖర్చుతో కూడిన వాటిని కాకుండా టపాసులు, పూలదండలతో కాకుండా చిన్నపాటి పూలతో కలిస్తే బాగుంటుందన్నారు.అలాగే మైదు కూరు నియోజకవర్గం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మె ల్యే ద్వారా తెలుపుతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సాధారణ ఒక చిన్న పల్లెటూరి నుండి వచ్చిన నేను నేడు ఎమ్మెల్యేగా చాలా సంతోషంగా ఉందన్నారు. మైదుకూరు ప్రజలు బ్రహ్మారథం పట్టి గెలిపించిన వారందరికీ బాధ్యులుగా ఉంటార న్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరి మన్ననలు పొం దుతానన్నారు. ఎర్రచెరువుకు శాశ్వత జి.ఓ. ప్రతి వీధిలో సిమెంటు రోడ్డు, మైదుకూరు సంతను మార్పుకు కృషి చేశానని, అలాగే తహసి ల్దారు కార్యాలయం త్వరలో అందుబాటులోకి వచ్చేందుకు కూడా కృషి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ధనపాల జగన్, బి.ఎన్. శ్రీనివాసు లు తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## బ్రహ్మసాగర్ నుండి నీటిని విడుదల చేసిన ఎం.పి. ఎమ్మెల్యేలు

బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : తెలుగుగంగ ప్రాజెక్ట్ ఎడమ కాలువనుండి నీటిని విడుదల చేసిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మ హేష్ యాదవ్, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి రితీశ్ రెడ్డి, ఈసందర్భముగా వారు మాట్లాడుతూ, తెలుగు గంగ ప్రాజెక్ట్ నీటి ఆయకట్టు ద్వారా మైదుకూరు నియో జకవర్గంలోని బ్రహ్మంగారిమఠం మండలమే కాకుండా, బద్వేల్ నియోజక వర్గంలోని పోరుమామిల్ల, కలసపాడు, కాసినాయన బద్వేల్ మునిసి పాలిటీలోని ప్రజలకు త్రాగు నీరు అవసరాల నిమిత్తం, రైతుల కోరికమేరకు బ్రహ్మసాగర్ నుండి నీటిని విడుదల చేసినట్లు వారు తెలిపారు కృష్ణాజిల్లా ద్వారా ఈ సంవత్సరానికి 8.5 టీఎంసీలు, రావడం జరిగింది అని ఇంకా 14 టీఎంసీలు రావాల్సి ఉండగా దానికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేస్తు న్నామని నవంబర్ చివరి నాటికి 14 టిఎంసి నింపుతామని వారు అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు మింగండి రక్తహీనతను నివారించండి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీలోని పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం జరపడమైనది, ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ల సలహా మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వాడటం శరీరంలోని నులి పురుగులు నశిస్తాయని. రక్త హీనత బారున పడకుండా కాపాడుతాయ న్నారు. మండల విద్యాధికారిణ్ణి ప్రమీల మండలాభివృద్ధి అధికారిణి నూర్జ హాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి జాతీయ నులిపురుగుల దినోత్సవం సంద ర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నురుపురుగుల నివారణ కోసము వైద్య సిబ్బంది ఇవ్వబడినటువంటి ఆల్బెండజోళ్ళు మాత్రలు మింగి రక్తహీనత లేకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది. అదేవిధంగా ప్రతి గురువారము పాఠశాల యందును రక్తహీనత కొరకు ఐరన్ మాత్రలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని భోజ నము తర్వాత, చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కోసము ప్రభు త్వం వారు సంవత్సరానికి రెండు పర్యాయములు ఆల్బెండజోల్ మాత్రలు వేయవలెను ఆదేశాలు వచ్చినాయి, కావున ప్రతి విద్యార్థినీ విద్యార్థులు క్రమము తప్పకుండా నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోళ్ళు మా త్రలు మ్రింగివలెను, ఈ నులిపురుగులు మన శరీరంలో ఉండటం వలన మనకు రక్తహీనత, అలసటగా ఉండటము ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలు సరిగా అర్థం చేసుకోకపోవడం, తీవ్రమైన కడుపునొప్పి మొ దలగు లక్షణాలు ఉంటాయి, నివారణ కోసము ఖచ్చితముగా సంవత్స రానికి రెండు పర్యాయములు నులిపురుగుల నివారణ కోసం ఖచ్చితముగా ఆల్బెండ జోలు మాత్రలు మింగవలెను అని పేర్కొనడమైనది, ఈ కార్యక్ర మంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ, ఆరోగ్య విద్య ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమం లోఉపాధ్యాయిలు,ఉపాధ్యాయురాలు, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ మరియు శ్రీరాములయ్య ,ఏఎన్ఎం సుధాథిరావతి ఆర్ లక్ష్మీదేవి, లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# రబ్బా చిన్న వీరన్న నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని వ్యవసా య శాఖ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న రబ్బా చిన్న వీరన్న (57 సంవత్సరాలు) మరణించడంతో ఆయన భార్య వెంకట సుబ్బ మ్మ, కుమారుడు విష్ణు వర్ధన్, కుమార్తెలు వీణా, విజయ శ్రీ, కోడలు మౌనిక, అల్లుళ్ళు రాజగోపాల్, సంతోష్, అన్న హౌసింగ్ విశ్రాంత ఈ ఈ వీరన్న, తమ్ముడు రమేష్‌లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం వారికి కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి చెన్నారెడ్డి కాలనీ లోని మృతుని స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి విజయవాడ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు వయసు పరిమితం కాద ని, కుటుంబంలోని వ్యక్తి మరణించిన సమయంలో మరణించిన జీవించేలా చేసి ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధులకు వెలుగు ప్రసాదించే నేత్రదా నం చేయాలన్న మానవత్వంతో కూడిన మనసు ఉంటే చాలు అని, మనిషి మరణించినప్పుడు నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 7093204537లకు సమాచారం ఇస్తే చాలు పార్థివ దేహం వద్దకే వ చ్చి నేత్రాలు సేకరిస్తామని, ఈ బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్ర దాయంగా అలవరచుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదా నం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, తోటి ఉద్యోగు లు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# చక్రాయపేట టీడిపి ఇన్‌చార్జిగా మహేశ్వర్ రెడ్డిని కొనసాగించాలి

## తమ మద్దతు మహేశ్వర్ రెడ్డికే అంటూ మీడియా సమావేశం పెట్టిన కార్యకర్తలు



చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జిగా తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డిని కొనసాగించాలని మహేశ్వ రరెడ్డి మద్దతుదారులు డిమాండ్ చేశారు. నాగుల గుట్టపల్లెలోని మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఇంచార్జి వర్గం కలిసి మండల ఇన్చార్జిగా కొనసాగేందుకు మహేశ్వర్ రెడ్డి అర్హుడ అని ఎందుకు అనర్హుడు అనేది జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసులు రెడ్డినీ కలిసిన వారు తెలపాలని డిమాండ్ చేశారు. ఇదే శ్రీనివాసులు రెడ్డి ఇప్పుడున్న వాళ్లందరినీ పిలిచి కలిసికట్టుగా పని చేయాలని కోరారని ఇప్పుడు నలుగురు వెళ్లి మహేశ్వర్ రెడ్డిని తొలగించాలని కోరడం ఎంతవరకు సమంజసమని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నిలబెట్టి కార్య కర్తలకు అండగా ఉంటున్న మహేశ్వర్ రెడ్డి పై నిరాధారణమైన ఆరోపాలన లు చేయడం విడ్డూరమన్నారు. నాలుగు ఐదు రోజులు ముందు తెలుగుదేశం పార్టీలోకి వచ్చి వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మహే శ్వర్ రెడ్డి కోసం అధిష్టానాన్ని కలిసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపా రు. కార్యక్రమంలో చక్రాయపేట మండల ఉపాధ్యక్షులు చంద్ర, చిలేకంపల్లి రామంజుల్ రెడ్డి, కొండవాళ్ళ పల్లె అశోక్, తుపాకుల చంద్ర,మెడికల్ స్టోర్ ఆంజనేయులు,సుబ్బరామయ్య,గణేష్,యోగిస్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,శంకర్ రెడ్డి,అమర్,కిషోర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడూరు ఎస్సై రాజును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన దళిత వేదిక ప్రతినిధులు



కలసపాడు (బి.కోడూరు) మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన బి కోడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు ను మంగళ వారం ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు సి ఓబయ్య, దళి త వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ యోహాను మర్యాద పూర్వకంగా కలిసి అభినంద నలు తెలిపారు. ఈసందర్భంగా శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండ లంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించడం జరిగింది ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు సీ.రామకృష్ణయ్య పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ ఆకస్మిక మృతి

## శోక సముద్రంలో కుటుంబ సభ్యులు ఆర్మీ లాంఛనాలతో అంత్యక్రియలు




వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆర్మీ జవాన్‌గా పనిచేస్తున్న స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన చల్లా సుబ్బారావు(39) ఆకస్మిక మృతి చెందారు. వివరాల్లోకి వెళి తే.. చల్లా సుబ్బారావు 18 ఏళ్ల క్రి తం ఇండియన్ ఆర్మీకి ఎంపిక య్యారు. ఈ క్రమంలో అరుణా చల్ ప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 15న డ్యూటీలో ఉండగానే ఆకస్మికంగా మృతి చెందారు. ఆర్మీ అధికారులు పార్థివ దేహాన్ని తన స్వగ్రామం వేంపల్లెకు తీసుకువచ్చి ఆర్మీ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య రేణుక, పిల్లలు హేమ, జగదీష్, తల్లిదండ్రులు సూర్యనారాయణ, వెంకటమ్మ లు ఉన్నారు. ఆకస్మిక మృతి పట్ల కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు.

# స్వచ్ఛతాహీ సేవా పర్యటనకు విశేష స్పందన



కడప కార్పొరేషన్,మేజర్‌న్యూస్ :కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై.ఓ. నందన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా పర్యటనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అదనపు కమిష నర్ రాకేష్ చంద్రం సారథ్యంలో పాత బస్టాండ్ వద్ద “స్వచ్ఛతా హీ సేవా” కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నగరపాలక కార్పొరే టర్లు, సిబ్బంది పాల్గొని పాత బస్టాండ్ పరిసరాలలో చెత్తను సేకరించి, శు భ్రతా కార్యక్రమం చేపట్టారు. నగరంలోని పౌరులు పరిశుభ్రతపై అవగాహ న కలిగించాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణ పరిశుభ్రత కాపాడుకోవాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. “స్వచ్ఛతా హీ సేవా” ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన కడప నగరాన్ని నిర్మించడానికి కడప నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని అధికారులు వెల్లడించారు.

# నులిపురుగుల నివారణపై అవగాహన

## అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాల, మండలంలోని తాళ్లపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నులిపు రుగుల నివారణపై అవగాహన నిర్వహించినట్లు పిహెచ్సి హెచ్ఇ షఫిఉన్నిషా తెలిపారు. మంగళవారం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించవచ్చన్నారు. 1-2 ఏళ్ల లోపు పిల్లలకు సగం, 2-3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలన్నారు. అలాగే 3-19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలి నంతరం నీరు త్రాగాలన్నారు. నులిపురుగుల బారిన పడకుండా రెండు చేతు లు పరిశుభ్రంగా కడిగిండాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. వీటి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ ఎంలు సుగుణమ్మ, శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎంలు నాగస్వర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### కలిబండ గ్రామంలో నూతన బోరును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





చిన్నమండెం,మేజర్ న్యూస్ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో వివిధ సమస్యలపై విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ... చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో నీటి సమస్య ఉందని ప్రజలు తమకు తెలుపుగా నేడు నూతన బోరును వేయడం జరిగిందన్నారు. ప్రజల కోరిక మేరకు కలిబండ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, కరెంటు సమస్యలు లేకుండా చర్యలు చేపడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90రోజులకే రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 56 బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలిబండ గ్రామంలోని వీధి వీధి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిబండ గ్రామానికి చేరుకోగానే టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్య లన్నీ మంత్రి దృష్టికి తీసుకురాగా వాటన్నింటినీ పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇచ్చారు.

## ఓబులవారిపల్లిలో మోడీ జన్మదిన వేడుకలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రం లోని బిజెపి కార్యాలయం నందు చిన్ని రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు ఈరోజు దేశంలో దేశ రక్షణ కోసం పటిష్టమైన ఆర్మీ కలిగి ఉందంటే అది నరేంద్ర మోడీ సామర్థ్యానికి నిదర్శనం అన్నారు రానున్న రోజుల్లో రాష్ట్రానికి దేశంతో పాటు ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా బిజెపి పార్టీ అతి బలమైన శక్తిగా ఎదగనుందని చిన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం గాజుల వెంకట్రాం పురం నుండి ఎంపిటీసీ కస్తూరి ఈశ్వరమ్మను బిజెపి కండువా కప్పి గజమాలతో బిజెపిలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కస్తూరి ఈశ్వరమ్మ చిన్ని రెడ్డి గోపాల్ రెడ్డి జనసేన సీనియర్ నాయకులు మాదంమని జనసేన యువ నాయకులు కటికం నాగేంద్ర బుచ్చిరెడ్డి సుబ్బిరామిరెడ్డి పల్లా నారాయణ ఫణీంద్ర ఉమ్మడి కడప జిల్లా మాజీ కార్యదర్శి కృష్ణారెడ్డి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ పివిఎస్ రాజు బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం :ఎంపీడీవో జాషువా

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ పరిసరాల పరిశుభ్రం తోనే ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీడీవో జాషువా అన్నారు మంగళవారం స్వచ్ఛత హీ సేవ, స్వభావు స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో ఎంపీడీవో కార్యాలయం నుండి రైల్వేకోడూరు పట్టణ వీధుల్లోఎం పిడిఓ జాషువా రైల్వే కోడూరు మేజర్ గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ రావుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎంపీడీవో కార్యాలయ ఆవరణం లో మొక్కలు నాటి ఆరోగ్య సూత్రాలను తెలియజేసే ప్లకార్డులతో స్థానిక ప్రజలు పంచాయతీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆరోగ్య సూత్రాలను, పరిసరాల పరిశుభ్రతలను తెలియజేసే ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ప్రసాద్‌రావు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమ రాజ్, టిడిపి నాయకులు భువన పంచాయతీ కార్యదర్శులు దొరబాబు, విజయ లక్ష్మి, గంగయ్య ఈసీ ఉమామహేశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రామయ్య, సిఓ లు ప్రజావతి, గీతా, నాగరాజు స్థానిక ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకుతోటలో పురుగులు నివారణ చర్యలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:ఓబులవారిపల్లి మండలం ప్రకృతి వ్యవసాయం మండల ఇన్చార్జి ఎంసీఏ బుల్లయ్య గాదెల యూనిట్లో పని చేస్తున్న గంగాధర్ ఈరోజు సహదేవ అనే రైతు పొలంలో ఆకుతోటకు పసుపు బ్లూ పల్లెలో గమ్ము అతికించి దోమలు పురుగులు అన్ని కూడా ఆకర్షణంగా హత్తుకుంటాయి పంటకు హానికరంగా లేకుండా కాపాడుతుంది ప్రతి రైతు కూడా ఇలా అమర్చుకోవాలి ఆకుతోటకు జీవామృతం పెరుగుదలకు ఉపయోగపడుతుంది తెగులుకు ఆకుల అల్లముతో కషాయాలు తయారు చేసుకోవాలి. చూస్తున్న సలహాలు ఎంసీఏ బుల్లయ్య మోడల్ మేకర్ తిరుపాలమ్మ సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ఐసిఆర్‌పి సహదేవ హాజరడం జరిగినది.

## స్వచ్ఛత హి సేవా అవగాహన కార్యక్రమం



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం బురకాయల కోట గ్రామంలో మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం జడ్పీ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, బీసీ సెల్ అధికార ప్రతినిధి ముత్తుకూరు మౌలా, సెక్రెటరీ మహమ్మద్ ఆజాద్, సర్పంచ్ విజయమ్మ, అసిస్టెంట్ మధు రేవతి, శివమ్మ, ముంతాజ్, రసూల్, నరావుల మౌల, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఉర్లగడ్డ పోడులో స్వచ్ఛతాహి కార్యక్రమం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు కాలనీలో వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛతహి కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం పరిసరాలు పరిశుభ్రత చేయడం తదితర వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వారు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. గ్రామంలోని అందరూ స్వచ్ఛతహి కార్యక్రమాన్ని పాటించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడపాలని పిలుపునిచ్చారు. పలుగ్రామాలకు సంబంధించిన పనులను గ్రామస్తులు ఆధ్వర్యంలో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని వారు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, మాజీసర్పంచ్ రామిరెడ్డి ఓబుల్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువ అబ్బవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామ సచివాలయ భవనాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివా లయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించా లన్నారు. ఈ సందర్భంగా మంత్రిని ఎగువఅబ్బవరం గ్రామ ప్రజలు గజమాలతో సన్మానించారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



రాయచోటి మేజర్ న్యూస్: "ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం" అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వలన విద్యార్థులలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులలో రక్తహీనతను నియంత్రించడానికి, వ్యాధి నిరోధకతను మెరుగు పరచడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఇందు కోసం పాఠశాలలోని 476 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణకు గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారాన్ని ఎప్పుడు కప్పి శుభ్రంగా ఉంచడం, శుభ్రమైన నీటిని తాగడం, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ఉండడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఏదైనా తిన్న తర్వాత, మరుగు దొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి జాగ్రత్తలను విద్యార్థులు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఆశావర్కర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

### మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: ఏ.ఆర్. కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్య గత నెలలో 31 తేదీన రోడ్డు ప్రమాదాన్ని గురై కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి. రేఖం కృష్ణయ్య మృత దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుం బానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను త్వరగా వచ్చే విధంగా అధికారులకు సిఫారసు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిచెట్టి చంద్రమౌళి. రేఖ ఆంజనే యులు. రేఖం నారాయణ. ఎస్ కిష్టయ్య. చిన్నకృష్ణారెడ్డి. రమేష్. రాజశేఖర్. బాలకృష్ణ. పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



రాయచోటి, మేజర్ న్యూస్ : ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. మంగళ వారం రాయచోటి కలెక్టరేట్ నందలి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమావేశ హాలులో భువనేశ్వర్ నుంచి పిఎంఎవై గ్రామీణ్ మరియు అర్బన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 విధి విధానాలను ప్రారంభిం చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని గ్రామీణ, మునిసిపల్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రాంతాలలో 2023- 24 కు సంబంధించి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఒక కోటి కొత్త ఇండ్లకు భువనేశ్వర్ నుండి ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. వర్చువల్ సమావేశం అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జారీ చేసిన నూతన విధి విధానాలను ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఒక గూడు ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరైన వారందరూ త్వరగా ఇండ్లను పూర్తి చేసు కునేలా గృహ నిర్మాణశాఖ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మా ణాలు జరుగుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించాలన్నారు. సొంత ఇంటిలో ప్రతి కుటుంబం ఆనందంగా జీవితం సాగించేలా అన్ని సౌకర్యాలు సమన్వయంగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం తుదిదశలో ఉన్న గృహా లన్నింటిని త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, ఈఈలు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీఎస్ఈ సిలబస్‌ను రద్దు చేయలేదు

### పరీక్షల ప్రశ్నాపత్రంలోనే మార్పులు
### తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదు
### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



రాయచోటి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలలో అమలవు తున్న సీబీఎస్ఈ సిలబస్ ను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని వస్తున్న వార్తల్లో నిజం లేదని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబిఎస్ఈ సిలబస్‌ను రద్దు చేయలేదని, ప్రస్తుతం కేవలం 1000 పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు సీబీఎస్ఈ బోర్డు ద్వారా కాకుండా రాష్ట్ర బోర్డు ద్వారా పరీక్షలు రాసే విధంగా మాత్రమే మార్పులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సీబీ ఎస్ఈ బోర్డు ద్వారా పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఆగస్టు నెలలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో దాదాపు 326 పాఠశాలలలో జీరో ఫలితాలు వచ్చాయన్నారు. 60 శాతం మంది పైగా విద్యా ర్థులు ఫెయిల్ కావడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు రాసే దాదాపు 76, 990 మంది విద్యార్థులకు పదవ తరగతి అనేది పునాది లాంటిది కాబట్టి వారి భవిష్యత్తు నాశనం కాకుండా ప్రస్తుత ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుశంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ గురుశంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి .ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురుశంకర్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ తనపై అభిమానం, ఆప్యాయత చూపిన ఆలయ కమిటీ సభ్యులకు,నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## అండర్ 19 ఎంపికలలో మోడల్ స్కూల్ సత్తా



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 హాకీ గర్ల్స్ అండ్ బాయ్స్ కాంపిటీషన్స్ వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ కడప లో జరిగాయి. ఈ ఎంపికలలో మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. మేరీ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, హర్షిత ఫస్ట్ ఇయర్ సిఇసి, మమత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, రోహిత్ సెకండియర్ ఎంపీసీ నవంబర్లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## దేవతలకు స్వర్గాన్ని నిర్మించిన మహనీయుడు శ్రీవిరాట్ విశ్వకర్మ

### - శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : వేయికళలకు అధిపతి శ్రీవిరాట్ విశ్వకర్మ అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజ హాన్ బాషా కీర్తించారు. మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జహా హాజరుకాగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ పురాణాలు దేవతలకు విశ్వకర్మ స్వర్గలోకం నిర్మించి నట్లు చెబుతాయన్నారు. సమాజంలో విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానమని గుర్తు చేశారు.ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, ఇందులో భాగంగా వారి వృత్తిని ప్రోత్స హిం చేందుకు విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మదనపల్లి నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణుల శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అనంతరం విశ్వబ్రాహ్మణ ప్రతి నిధులు మాట్లాడుతూ ఈరోజు విశ్వబ్రాహ్మణులకు పండుగ రోజని, ఆరాధ్య దైవం విశ్వకర్మ జయంతిని అంగరంగ వైభవంగా జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు.తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు నారాయణ ఆచారి, పచ్చిపాల రామకృష్ణఆచారి, డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, సుమంత్‌కళ్యాణ్, యుగంధర్ ఆచారి, చిన్నా, విశ్వ విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ విరాళం

### - ఎమ్మెల్యేకి 2 లక్షల 116 రూపాయలు చెక్కు అందజేత



మదనపల్లె,మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు 2 లక్షల 116 రూపాయలు చెక్కును మంగళ వారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితు లను ఆదుకోవడానికి పలు అసోసియేషన్లు,యూనియన్లు ముందుకు రావడం శుభపరిణామమన్నారు.యూనియన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, ప్రధా న కార్యదర్శి బి.వెంకట్రమణ,కార్యదర్శి ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వరదల కారణంగా వేలాది కుటుంబాలు సర్వం కోల్పోవడం తమను కలచి వేసిందన్నారు.వరద బాధితులకు యూనియన్ ద్వారా రూ.2 లక్షల 116 రూపాయలు పోగుచేసి ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అంద జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు టైల్స్ నారాయణ, పి.వెంకట్రమణ, రమణ,మల్లికార్జున,పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పతిపాల్గొన్నారు.

## పరీక్షల ద్వారా దృష్టి లోపాలను నయం చేసుకోవచ్చు



మదనపల్లి, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలిక ల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి తెలిపారు. మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వ హించారు. విద్యార్థినులందరికి, సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థినుల దృష్టిలోపాలను వారికి తెలియజేస్తూ రిపోర్టులు అందించారు. డాక్టర్ అగర్వాల్ ఐ ఆసుపత్రిలో అవసరమైన వారికి తక్కువ ధరలకు, ఉచితంగాను కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఇమాన్యుల్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్నమండెంలో స్వచ్ఛత హి సేవ్ కార్యక్రమం



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం గ్రామపంచాయతీ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు చిన్నమండెంలో స్వచ్ఛత హి సేవ్ కార్యక్రమం మంగళవారం ఎంపీడీవో దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని పాఠశాల విద్యార్థి విద్యార్థులచే మండల నడి వీధిలో ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్యము పై పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ అనంతరం చిన్నమండెం బస్టాండ్ యందు మానవ హారంగా నిలబడి స్వచ్ఛభారతపై గ్రామాలలో ప్రతి ఒక్కరి ఇండ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో దివ్య ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ప్రజలు బస్టాండ్ ముందు ఉన్నటువంటి వాహనదారులు తదితరులు పాల్గొని సేవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఎస్ఐ లోకేష్ రెడ్డిని సన్మానించిన టీడీపీ నాయకులు



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి ఎస్ఐ గా విధులు నిర్వ హిస్తున్న లోకేష్ రెడ్డిని టీడీపీ నాయ కులు ఘనంగా సన్మా నించారు, మంగళవారం మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, రాజం పేట కార్య నిర్వాహక కార్యదర్శి సోముశేఖర్, మండల నాయకులు పురుషోత్తం, సిద్దమ్మ, నాగేంద్ర, గులాం వల్లి, ధనశేకర్ లోకేష్ రెడ్డికి గజమాల, దుస్సలవలతో ఘనంగా సన్మానించారు,

## మండలాలలో నీటి సమస్య తీర్చిన మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం మేజర్ న్యూస్. చిన్నమండెం మండలంలోని కలి బండ హరిజనవాడలో మంగళవారం తాగునీటి కొరకు బోర్ పాయింట్ వద్ద టెంకాయ కొట్టి పూజలు చేసి ప్రారంభించారు నియోజకవర్గంలో లక్కిరెడ్డి పల్లి రామాపురం సమ్మె పల్లె గాలివీడు రాయచోటి చిన్నమండెం మండలాల్లో తాగునీటితో ఇబ్బందులు ఉన్నటువంటి గ్రామాల్లో 56 బోర్లు వేయించి తాగునీటి సమస్య తీర్చుటకు రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వీలు కల్పించారు నియోజక ప్రజలు తాగునీటి సమస్య తీర్చినందుకు ఆయనకు ఎల్లవేళల రుణపడి ఉంటామని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఈ నెల 19 నుండి ఎపి ఆన్ లైన్ సాండ్ పోర్టల్ ప్రారంభం

## జేసీ అదితి సింగ్



కడప, మేజర్‌న్యూస్: ఈ నెల 19 నుండి ఎపి ఆన్ లైన్ సాండ్ పోర్టల్ అందరికీ అందుబాటులోకి రానుందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. ఈ పోర్టల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డ్ రూం లో న్యూ సాండ్ పాలసీ, ఎపి ఆన్ లైన్ సాండ్ పోర్టల్ మీద శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇసుక బుకింగ్ ప్రక్రియ, రవాణాదారుల జాబితా పొందుపరిచే ప్రక్రియ, బల్క్ వినియోగదారుల ఇసుక అవసరాన్ని ముందుగానే వెరిఫికేషన్ ను పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో తహశీల్దార్లు ముగించి సంబంధిత గనులు, భూగర్భ శాఖ ద్వారా జేసీ లాగింగ్ కు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ..క్షేత్ర స్థాయిలో గ్రామ సచివాలయాల్లోఉదయాం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు వినియోగదారుడు మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 6 వరకు మొబైల్ యాప్ ద్వారా సాండ్ బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. అంతే కాకుండా సాంకేతిక విజ్ఞానం సహాయంతో పారదర్శకంగా అందుబాటు ధరలకు, ఏ విధంగా కొత్త సాండ్ పోర్టల్ లో బుకింగ్ చేసుకోవచ్చునో అని డెమో ద్వారా తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న ఎంపీ,ఎమ్మెల్యే




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామినీ మంగళవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన తనయుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితీష్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి మేళ తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని సన్మానించారు. ఆయన వెంట బ్రహ్మంగారిమఠం టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఎస్సార్ శ్రీనివాసరెడ్డి ముదుమాల పోలిరెడ్డి పూజ శివ యాదవ్ సాంబశివారెడ్డి బోలా శ్రీనివాసులు ఆవుల దస్తగిరి రామానాయుడు టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిపిఎస్‌తో ఇసుక రవాణా సేవలు

## ఎపి ఆన్ లైన్ సాండ్ పోర్టల్ పై రవాణాదారుల శిక్షణా కార్యక్రమం




కడప, మేజర్‌న్యూస్: జిపిఎస్‌తో ఇసుక రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయని మాస్టర్ ట్రైనర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఈ నెల 19 నుండి ఎపి ఆన్ లైన్ సాండ్ పోర్టల్ ప్రారంభమవుతున్న సందర్భంగా రవాణాదారులకు మైన్స్ అండ్ జియాలజీ శాఖలో నమోదు ప్రక్రియ, ఎంపియనల్ మెంట్ ప్రక్రియ గురించి శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ. రవాణాదారులు ప్రతి వాహనంకు తప్పనిసరిగా జిపిఎస్ ఫిట్ చేసుకోవాలని అన్నారు. పెర్ఫార్మెన్స్ సెక్యూరిటి డిపాజిట్ జమ చేయాలని, సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ కుదుర్చుకోవాలని డెమో వీడియో ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీసీ మీరా ప్రసాద్, అసిస్టెంట్ జియాలజిస్ట్ శ్రీనివాస్, రాయల్టీ ఇన్స్పెక్టర్ విమల, రవాణాదారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ర్యాలీ

## పరిసరాల పరిశుభ్రత తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

## లింగాల ఎంపీడీవో లోకేష్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలోనూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యవంతులను చేయాలని, రోడ్లపైన, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, మురుగునీరు రోడ్లపైకి వదలరాదని, ప్లాస్టిక్ కవర్లను, బాటిల్స్‌ను వాడరాదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తద్వారా వివిధ రకాల సీజనల్ వ్యాధులను రాకుండా అడ్డుకోవచ్చని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఈనెల 17 నుండి జాతిపిత మహాత్మాగాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 వతేదీ వరకు ప్రతి గ్రామ గ్రామాన విస్తృతంగా చేపట్టి, ప్రజలను చైతన్యవంతులను చేసి , క్లీన్ లింగాల మండలాన్ని ఆవి ష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని లింగాల ఎంపీడీవో లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులచే మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించి, లింగాల బస్టాండులో మానవహారం ఏర్పాటు చేసి, విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యఅవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులను అరి కట్టేందుకు, దోమల నివారణ, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకేష్, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఉపాధి హామీ పథకం ఏపీఓ గంగరాజు, సిఆర్పి జయచంద్రారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, వీఆర్వో శ్యామ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వీఆర్వోలు వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ఎమ్మెల్యే మాధవి రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము"సందర్భంగా మునిసిపల్ హై స్కూల్(మైన్), కడప నందు జెసి అదితి సింగ్, ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ప్రారంభోత్సవం చేసిన తర్వత ఆమె మాట్లాడుతూ 01 నుండి 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మి॥గ్రా. మరియు 03 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు "అల్బెండజోల్" 400 మి॥గ్రా. మాత్రలు మధ్యాహ్న భోజనం తరువాత వేస్కోవాలని సూచించారు. అలాగే "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" ప్రాముఖ్యత మరియు వ్యక్తిగత పరిశుభ్రత, (గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం , "ఆరోగ్యవిద్య" వంటి అంశాలపై వివరించారు మరియు విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు, సచివాలయ సిబ్బంది కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నాగరాజు, కమిషనర్ సంధన్, శ్రీఈఓ అనురాధ, అదనపు కమిషనర్ రాకేశ్, కడప, డా. ఉమా మహేశ్వర కుమార్, డిఐఓ, కడప, డాక్టర్ రమేశ్ రెడ్డి, డా.సుమధుర, రాధా కృష్ణ నగర, రమణమ్మ,, నవీన్ కుమార్, ప్రోగ్రాం మేనేజర్ వెంకట రమణ , కుమారి, హెచ్ఈ, మరియువైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



పులివెందుల రూరల్ క్రైమ్, మేజర్‌న్యూస్: పులివెందుల మండలం ఉలిమెళ్ళ గ్రామానికి చెందిన కొమ్మ సోమిరెడ్డి అనే రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. వివరాలకు వెళితే రోజువారి పనుల్లో భాగంగా రైతు కొమ్మ సోమిరెడ్డి తన పొలం వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేస్తుండగా ప్రమా దవశాత్తు స్టార్టర్‌కు విద్యుత్ ప్రసరించడంతో రైతు కొమ్మ సోమిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుప త్రికి తరలించిన కుటుంబ సభ్యులు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముద్దనూరులో స్వచ్ఛత హి సేవ ర్యాలీ, మానవహారం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ లక్ష్యంగా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పిస్తూ, ముద్దనూరులో ర్యాలీ మానవహారం కార్యక్రమాలు జరిగాయి. ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి స్వచ్ఛత సేవా హి కార్యక్రమం ప్రారంభమైంది. ముద్దనూరు ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈవోపీఆర్డీ వీరభద్రుడు, ముద్దనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బోనం సరళ, వెలుగు ఇన్చార్జి ఏపిఎం ఇబ్రహీం తదితరులు పరిశుభ్రత పై అవగాహన ను కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీధులలో ర్యాలీగా తిరుగుతూ పట్టణంలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహనను కల్పించారు. ర్యాలీ, మానవహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాల్లో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయాలి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: అన్న క్యాంటిన్లు కేవలం నగర, పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా మండల కేంద్రాల్లో కూడా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం ఎక్కువని, వారికి ఆకలి ఉంటుందన్నారు. గ్రామాల పట్ల వివక్ష చూడకుండా మండల కేంద్రాల్లో, మేజర్ పంచాయతీల్లో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయాలన్నారు.

**ఎన్ఎంసికి లేఖ రాయడం దుర్మార్గం..**

మౌలిక వసతులు, సిబ్బంది కొరత సాకులు చూపి పులివెందుల మెడికల్ కళాశాలకు ఎన్ఎంసి మంజూరు చేసిన 50 సీట్లు వద్దని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో సగం ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, సిబ్బంది కొరత ఉందన్నారు. ఆ మాత్రన వీటిని మూసేస్తారా? అని తులసిరెడ్డి ప్రశ్నించారు. దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ తీరుందన్నారు. ఎన్ఎంసికి అండర్ టేకింగ్ లెటర్ ఇచ్చి మెడికల్ కళాశాల ప్రారంభించాలని కోరారు.

**పరస్పర బదిలీకు అవకాశం..**

ట్రిపుల్ ఐటీల్లో విధ్యార్థుల పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని తులసిరెడ్డి కోరారు. ఇటీవల అడ్మిషన్లు పూర్తయ్యాయని, శ్రీకాకుళం జిల్లా విధ్యార్థులకు కడప జిల్లా ఇడుపులపాయలో, కడప జిల్లా విధ్యార్థులకు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్లు వచ్చాయన్నారు. దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం ఉంటుందని, వీటి సమస్య పరిష్కారానికి ట్రిపుల్ ఐటీ అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ చైతన్య వేదిక సమావేశం



కడప, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : బ్రాహ్మణుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎన్నో విధాలుగా సహాయ సహకారాలుఅందించి బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్నదని బ్రాహ్మణ చైతన్య వేదిక కడప, అనంతపురం నాయకులు పీ.వీఎస్ వి ప్రసాదరావు, సుగూ రు రఘునాధ రావు తెలిపారు. కడప నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో బ్రాహ్మణుల అభివృద్ధికి సంక్షేమానికి ఎన్నో పథకాలను బ్రాహ్మణ కార్పొ రేషన్ ద్వారా ప్రవేశపెట్టి విద్యార్థులుకు స్కాలర్షిప్ నుంచి అంతిమ సంస్కారాల వరకు బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రకరకాల పథకాలుప్రవేశపెట్టి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు బ్రాహ్మణ చైతన్య వేదిక ద్వారా బ్రాహ్మణుల అభివృద్ధికి ఎన్నో సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. 2024లో మన రాష్ట్రంలో 4 శాతం ఉన్నటువంటి బ్రాహ్మణులందరు కూడా ఏకతాటిపై నిలిచి బ్రాహ్మణుల ఓట్లన్నీ తెలుగు దేశం వైపు మళ్ళించడంలో చైతన్య వేదిక ప్రధానా పాత్ర పోషించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మరల అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడానికి అక్టోబర్ నెల చివరికి కానీ నవంబర్ మొదటి వారంలో గాని రాష్ట్రస్థాయి చైతన్య వేదిక సమావేశ ము గుంటూరులో ఏర్పాటు చేయదలచినట్లు నాయకులు తెలిపారు. ఆ సమావేశంలో బ్రాహ్మణుల అభివృద్ధికి సంక్షేమానికి కావలసినటువంటి మార్గదర్శకతల గురించి అందరితోటి చర్చించి ఏ విధంగా అయితే బ్రాహ్మణులకు ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేసి నట్లు నిర్ణయాలు తెలుగుదేశం పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి మన ఆశయాలకు అనుకూలంగా బ్రాహ్మణ కార్పొరేషన్, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా పేద పథకాలు మళ్లీ పునర్విత్తం కావా లనే ఆశిస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణులంటే పురోహితులు, అర్చకులు మాత్రమే కాదని చిన్న చిన్న ఉద్యోగస్తులు కూడా ఉన్నారని వాళ్ళందరికీ కూడా సంక్షేమ అభివృద్ధి అవసరమని ప్రైవేటు ఉద్యోగస్తులకు కూడా ఏదన్నా పథకాల ద్వారా అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పం కూడా ఉందని అందుకే అందరం కలిసి గుంటూరు వేదికలో చర్చించి మన సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రాబోయేటటువంటి బడ్జెట్లలో కార్పొరేషన్‌కు పోయినసారి కంటే అధిక మొత్తంలో నిధులు కేటాయించి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలని బ్రాహ్మణులు అందర్నీ ఒకే తాటి మీదికి తీసుకొచ్చి అందరు కూడా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి మళ్ళీ అధికారంలోకి తెచ్చేందుకు కూడా బ్రాహ్మణ చైతన్య వేదిక 2024 ఎన్నికలకు ఇప్పుడు నుంచే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి నాయకులు అందరూ కలిసి ఒక తేదీని నిర్ణయించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా సమావేశానికి హాజరయ్యేటట్లు ప్రయత్నాలు చేస్తున్నామని త్వరలోనే తేదీని ఖరారు చేస్తామని కాబట్టే రాష్ట్రంలో ఉండేటువంటి బ్రాహ్మణ తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు చైతన్య వేదిక నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని చైతన్య వేదిక నాయకులు ప్రసాదరావు, రఘునాధరావు, గుంటూరు జిల్లా నాయకులు హరి, నంద్యాల జిల్లా నాయకులు పవన్ కుమార్, ప్రకాశం జిల్లా నాయకులు పి.వల్లి కుమార్, టీ.సుదర్శన్ రావు, ఐ..భాస్కర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత సృష్టికర్త ప్రధాని మోడీ

## బిజెపి నేత గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్‌న్యూస్: నవభారత సృష్టికర్త ప్రధాని నరేంద్రమోడీ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ కొనియాడారు. మంగళవారం ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు అనాధవృద్ధుల మధ్య వేడుకలు చేశారు. అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలతో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి అందేలా ప్రధాని మోడీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవినీతి రహిత పాలన చేస్తూ అగ్రదేశాల సరసన దేశాన్ని నిలిపారని, విశ్వగురువుగా ఖ్యాతి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, బిజెవైఎమ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర, ఈశ్వర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, చరణ్, జనసేన నాయకులు డాక్టర్ నరేంద్రబాబు, శ్యాం, మల్లికార్జున, ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

## సిడిపిఓ వి.సునీత



వేంపల్లె, మేజర్‌న్యూస్: నులిపురుగుల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత సూచించారు. మంగళవారం మండలంలోని ఆయా అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకోవడం, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోకుండా ఉండడం, చెప్పులు లేకుండా ఆరుబయట సంచరించడం, మల విసర్జనంతరం చేతుల శుభ్రత పాటించకుండా పోవడం ద్వారా నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి రక్తాన్ని పీల్చి, రక్తహీనతకు కారణమవుతాయన్నారు. వీటి నివారణకు అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలను వేయించాలన్నారు. అలాగే అనారోగ్యంతో ఉన్న పిల్లలకు ఇవ్వరాదని సూచించారు. సిహెచ్ఓ రాణి, సూపర్వైజర్ అరుణాదేవి, ఏఎన్ఎంలు లక్ష్మి, అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, లక్ష్మిదేవి, కళావతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండలంలోని పాతూరు గ్రామంలో నివాసం ఉన్న సుంకరి వెంకట తిరుమలయ్య(44)సోమవారం గుండె పోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలకు వెళ్తే సోమవారం కూలి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి రాగానే గుండెల్లో నొప్పి అని చెప్పగా ఆసుపత్రికి తరలిస్తుండగా గుండెల్లో నొప్పి అంటూ చనిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం సహాయం చేయవలసిందిగా కోరారు.

# మన యర్రగుంట్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకుందాం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల మున్సిపాలిటీని పరిశుభ్రత తీర్చిదిద్దుదాం అని మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, రామకృష్ణయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో స్వచ్ఛత సేవలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నాలుగోడ్డ కూడలి వరకు నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పట్నంలో మన పరిసరాలను శుభ్రంగా చేసుకుంటే రోగాలు రావు అన్నారు. ప్రతి వ్యక్తి వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతు మున్సిపల్ పరిధిలోని వార్డు సచివాలయ సెక్రటరీలు అందరూ పారిశుద్ధ కార్మికులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి మనిషి స్వచ్ఛ భారత్ లో పాల్గొని తన ఇంటితోపాటు తన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో గంగిరెడ్డి, టిఎంసి హరిత, టిడిపి నాయకులు కొండారెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, రమేష్ రెడ్డి, తుంగ చంద్రమోహన్ యాదవ్ సంజీవరెడ్డిలతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిపిపి నందు విశ్వకర్మ, నరేంద్ర మోడీ జయంతి వేడుకలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని, ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎంఎస్ యూనియన్ ఆఫీస్ డిటి 12 రీజనల్ కార్యాలయం డాక్టర్ ఎం.వి.ఆర్ థర్మల్ కేంద్రం నందు ఘనంగా నిర్వహిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ మరియు విశ్వకర్మ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పుష్పాల శ్రీనాథ్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు,ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చౌటిపల్లి రామ గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మేడే కార్మిక దినోత్సవం కాదు, సెప్టెంబర్ 17 నేషనల్ కార్మిక దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించి సెలవు దినముగా ప్రకటించాలని కోరుతూ, విశ్వకర్మ జయంతి అనేది మొత్తం విశ్వానికి శిల్పి అయినటువంటి విశ్వబ్రాహ్మణులు మూల కట్ట కావున విశ్వకర్మ పూజ సెప్టెంబర్ 17న ఘనంగా జరుపుకోవడం జరిగిన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ ఆర్ వి రంగనాథ్ మరియు ఎం సుధాకర్, సుబ్బారావు, లింగమయ్య, రాజారెడ్డి, రాజేష్ రెడ్డి, రమణయ్య, చెన్నకేశవరెడ్డి ,పొన్న సుబ్బరాయుడు, కే వీరారెడ్డి ,వై హరిచంద్ర రెడ్డి, బాబుల్ రెడ్డి, నరసయ్య, బాలయ్య ప్లంబర్ శివ, పిండి మిషన్ శీను ,నరేష్ రెడ్డి సివిల్ రమణయ్య, ముస్తఫా ,బాబయ్య, షబ్బీర్, మురళి, ఎలక్ట్రీషన్ రాజేంద్రనాథ్ రెడ్డి, రమణ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణదారునికి తప్పని తిప్పలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: గృహ నిర్మాణదారుని వినూతన ప్రయత్నం వాటర్ బాటిల్లతో సిమెంటు స్తంభాలు తడపడం చూపరులను ఆకట్టుకుంది ఇదేమని గృహ నిర్మాణదారున్ని ప్రశ్నిస్తే మాది కాలువ కింద వడ్డీపల్లి గ్రామం ముక్కా వారి పల్లి పంచాయతీకి వస్తుందని బోరులో వచ్చే నీరు సన్నగా చుకుచుకు కారుతూ బింద నీళ్లు పట్టుకోవాలంటే అరగంట పాటు ఆగాల్సిందేనని అన్నారు. పంచాయతీ బోరులో వచ్చే నీరు గ్రామ మంతటికి చాలడం లేదని వచ్చిన నీరు కాస్త మోటర్లు పెట్టి మిద్దెల మీద ఉన్నట్యాంకర్ల నింపుకుంటున్నారు నూతనంగా కడుతున్న ఇంటికి మీరు పోయాలంటే తన పని కత్తి మీద సామల మారిందని చుక్క చుక్క నీటిని బిందెకు చేర్చి రెండున్నర లీటర్ల వాటర్ బాటిల్ తో నింపి కట్టిన సిమెంట్ పిల్లర్ స్తంభాలను ఎండిపోకుండా వినూత్న రీతిలో ఆలోచించి మీరు పోయడం జరుగుతుందని అధికారులు స్పందించి కాలువ కాడ వడ్డిపల్లి గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణదారుడు పుల్లగంటి సుబ్బరాయుడు తెలిపారు.

## స్విడ్జర్లాండ్ యూనివర్సిటీతో ఎంఓయు కుదుర్చుకోనున్న అన్నమాచార్య యూనివర్సిటీ



రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ అన్నమాచార్య విశ్వ విద్యాలయం ప్రో–చాన్సలర్ సి అభిషేక్ రెడ్డి ఇటీవల జ్యూరిచ్ విశ్వవిద్యా లయం, స్విడ్జర్లాండ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చలు జరిపారు. ప్రఖ్యాత జ్యూరిచ్ విశ్వవిద్యాలయం, దాని ప్రతిష్టాత్మక వరల్డ్ ర్యాంకింగ్‌లో 90వ స్థానంలో ఉన్నది. అన్నమాచార్య విశ్వవిద్యాలయం సాంకేతిక ప్రగతికి బలమైన భాగస్వామిగా నిలుస్తుంది. ఈ అవగాహన ఒప్పందం కుదిరిన తర్వాత, ఇరు విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థుల మార్పిడి సదుపాయం కలుగుతుంది, ఇది విద్యార్థులకు విభిన్న సాంస్కృతిక, విద్యా అనుభవాలను అందిస్తుంది. పరిశోధనల మార్పిడి ద్వారా ఇరు విద్యా సంస్థల ప్రగతికి తోడ్పాటును అందించాలన్న ఉద్దేశ్యంతో మౌలిక పరిశోధనలు జరగవచ్చు. అధ్యాపకుల మార్పిడి కూడా ఈ ఒప్పందంలో ఒక ముఖ్యాంశం, ఇది అధ్యాపకులకు, పరిశోధకులకు, నూతన ప్రాజెక్టులపై కలిసి పనిచేసే అవకాశం కల్పిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా అన్నమాచార్య విశ్వవిద్యాల యం అంతర్జాతీయంగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుంది. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ సి గంగిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలిపారు.

## ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని అన్నదానం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక టోల్గేట్ సమీపంలో బిజెపి నాయకుడు గడ్డం చంగల్ రాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించు కొని భారీ అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నూరేళ్లు చల్లంగా ఉండాలని దేవతామూర్తులకు పూజలు చేసినట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో తోట శ్రీనివాసులు, పూలపుత్తూరు రామసుబ్బారెడ్డి, విజయ్ కుమార్, కే.శ్రీనివాసులు, వాకచర్ల సుబ్బారావు, శంకర్‌రాజు రైల్వే కోడూరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక బల్క్ ఆర్డర్లను తహశీల్దార్లు పర్యవేక్షణ చేయాలి

### ప్రజలకు అందించే ఉచిత ఇసుక పారదర్శకంగా సరఫరా కావాలి
### నిర్వహణ రవాణా చార్జీలపై అవగాహన కలిగి ఉండాలి
### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉచిత ఇసుక బల్క్ ఆర్డర్లను తాసిల్దార్లు స్వయంగా పర్యవేక్షణ చేయడంతో పాటు వాటిని ఆడిట్ కూడా చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా నందు ఉచిత ఇసుక సరఫరా అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకపై ఒక్క రూపాయి కూడా ప్రజలపై భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. కేవలం నిర్వహణ రవాణా చార్జీలను మాత్రమే విని యోగదారులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేయాలని తాసిల్దార్లకు, మున్సిపల్ కమిషనర్లకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఉచిత ఇసుక బల్క్ ఆర్డర్లను తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో స్వయంగా ఆడిట్ చేయాలన్నారు. ప్రజలకు అందించే ఉచిత ఇసుక పారదర్శకంగా సరఫరా కావాలన్నారు. ఉచిత ఇసుక విధానంపై ప్రభుత్వ నిబంధనలను అవగాహన కలిగించుకోవాలి. సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. పబ్లిక్ డొమైన్స్ ఆన్లైన్ ద్వారా



మొబైల్ ద్వారా ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు రిజిస్టర్ చేసుకోవచ్చునని చెప్పారు. బల్కుగా వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న ఇసుకను తాసిల్దార్లు తప్పనిసరిగా ఆడిట్ చేయాలని సూచించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, ఆర్డీవో రంగస్వామి, తాసి ల్దార్లు, డిటీలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఉన్న శ్రీ కోదండ రామాలయం వద్ద మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు. శివరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు. రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి మోడీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర బిజెపి కార్యదర్శి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అందుచేతనే మూడవసారి సైతం భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ గెలవడం శుభ పరిణామని దేశ ప్రఖ్యాతి ఆయన పరిపాలనలో ప్రపంచస్థాయిలో వినిపిస్తుందంటూ ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ పరిపాలన అధికారంలోకి రావ డంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మస్తానయ్య, రాంప్రసాద్, విజయసాగర్, గంగిరెడ్డి, కొండయ్య, రామయ్య, భానుప్రకాష్‌రాజు గురూజీవర్మ, వెంకట సుబ్బారెడ్డి, .నరసింహులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఏఆర్. కానిస్టేబుల్ మృతి



రామాపురం మేజర్ న్యూస్ : కర్నూలు –చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వల చెరువు పంచాయతీ పరిధి లోని ఆంజనేయస్వామి గుడి వద్ద గత నెల 31వ తేదీన సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో ఏ.ఆర్ .కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్య( 54) అనే వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. మృతుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన వాడు శవపరీక్ష అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. స్వగ్రామ మైన కొత్తపల్లిలో అంత్యక్రియలు నిర్వహిస్తారని బంధువులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## నిషేధిత భూమిలో నిర్మాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఉందని తెలిసినవాళ్లు టీటీడీ వాళ్లు కడుతున్నారని సంతోషించారు. అంతలోనే గత ఏడాది ఆ సర్వే నెంబర్ మొత్తాన్ని 22ఏ లోంచి తీసేశారు. దీంతో ఏదో గోల్ మాల్ జరుగుతోందని అందరూ అనుకున్నారు. సోషల్ మీడియాలో కొందరు ఈ వ్యవహారాన్ని ప్రశ్నించారు. మీడియాలో అనుబంధ కథనాలు వచ్చాయి. దీంతో ఈ సర్వే నెంబరును తిరిగి 22ఏ లో ఎక్కించాల్సి వచ్చింది.

**కబ్జాలకు కలెక్టర్ ఆమోద ముద్ర**

అయితే ఈ మధ్యలో ఆ సర్వే నెంబరులోని దాదాపు ఎనిమిది ఎకరాలను కబ్జాదారులపాలు చేసేశారు. 3వ లెటర్లో 3.5 ఎకరాలు అన్నమాచార్య కాలేజీకి (ఇప్పుడు యూనివర్శిటీ) ఏపీఐఐసీ రిజిస్ట్రేషన్ చేసిచ్చినట్లు, వాళ్లు అక్కడ కళ్యాణ మండపం కట్టుకుంటున్నట్లు 22ఏ జాబితా లో రాశారు. 1వ లెటర్లో 2.4 ఎకరాలు, 2వ లెటర్లో 1.6 ఎకరాలు అంటే నాలుగు ఎకరాలను ఏపీఐఐసీ థర్డ్ పార్టీకి అమ్మడమో, లీజీకివ్వడమో చేసేసిం దని 22ఏలో రాశారు. ఇంకా నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపం పలానా వాళ్ల దని తెలిసింది గానీ, కాలేజీలు నడుపుతున్న భవనాలు మాత్రం ఎవరివి అనేది ఆ కలెక్టరు తెలుసుకోలేదు. ఆ భూములను ఏపీఐఐసీ లీజుకిచ్చిందా, అమ్మేసిందా అనేది కూడా తెలుసుకోలేదు. ఈ మొత్తం వ్యవహారంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. రెవెన్యూ 1బీలో 53వ సర్వే నెంబర్ మొత్తం విస్తీర్ణం 15.35 ఎకరాలు టీటీడీ భూమి అని ఉంటే ఏపీఐఐసీ ఎలా అన్నమాచార్య కాలేజీకి రిజిస్ట్రేషన్ చేయించ గలదు?. 22ఏలో తీసేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక మళ్లీ 22ఏలో ఎందుకు పెట్టాల్సి వచ్చింది. 22ఏలో పెట్టాక అక్కడ కళ్యాణ మండపం ఎలా కడతారు, కట్టుకుంటున్నారని ఏకంగా 22ఏ జాబితాలోనే ఎలా రాసేస్తారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు, పాలకులు ఎందుకు మిన్న కుండిపోయారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై ఓ సీనియర్ జర్నలిస్టు ఇటీవల కలెక్టరుకు ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు కూడా సమాచారం. ఈ స్థాయి అవినీతిపై కలెక్టర్ ఏ చర్య తీసుకుంటారో చూడాలి.

**రిజిస్ట్రేషన్ జరగలేదంటున్న సబ్ రిజిస్ట్రార్**

53వ సర్వే నెంబరుకు సంబంధించిన ఈ మధ్య కాలంలో రిజిస్ట్రేషనే జరగలేదని రాజంపేట సబ్ రిజిస్ట్రార్ చెబుతున్నారు. అలాంటప్పుడు అప్పటి కలెక్టర్ ఎలా రిజిస్ట్రేషన్ అయిందని రాశారు. ఆయన అబద్ధం రాశారా, సబ్ రిజిస్ట్రార్ అబద్ధం చెబుతున్నారా లోతైన విచారణ జరిగితే తప్ప వాస్తవాలు వెలుగులోకి వచ్చే సూచనలు కానరావడం లేదు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ భారత ప్రధాని నరేంద్ర మోడి 74 వ జన్మదినం సందర్భంగా పుల్లంపేటలో బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని, ప్రతి భారతీయుడు గర్వించదగ్గ అవినీతి రహిత పాలన అందించిన ఘనత మోడీకి దక్కుతుందని, ఆయన నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో దేశ అభివృద్ధికి, భద్రతకు పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ చంగల్



రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామసుబ్బారెడ్డి, స్టేట్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, సాయం శ్రీధర్ ,కంబాల శ్రీనివాసులు, పరమేష్ ,కుమార్ రెడ్డి ,శివ, వెంకటేష్ ,మనోహర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టు కొనుగోలు చేసేందుకు 50 వేల సొంత నిధులు

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని అలీమా బాద్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగులు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివేందుకు ఇప్పటి నుంచే వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు ఖర్చు చేస్తుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్, బుక్స్ వంటి విద్యా సామాగ్రి ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు బూట్లు, యూనిఫామ్ వేసుకొని పాఠశాలకు రావాల న్నారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను పాటిస్తూ నీట్ గా డ్రెస్ కోడ్ ధరించాలన్నారు. సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఉపాధ్యాయులు చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా విద్యార్థు లకు నేర్పించాలన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలలో రాణించడం వల్ల విద్య ఉద్యోగాలలో వారికి మొదటి ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టు కొనుగోలు చేసేందుకు తమ సొంత నిధుల నుంచి 50 వేల రూపాయలు ఇస్తానన్నారు. మరియు ఉర్దూ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు

# ప్రజా దర్బార్‌కు పోటెత్తిన ప్రజలు

## జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు



రాయచోటి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివా సం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భం గా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగు తుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మంత్రి ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. కార్యక్రమంలో అన్నమయ్య, జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్‌కు ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

# నిరంతర అంతరాయంలో ట్రాఫిక్ సిగ్నల్..



బద్వేల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ నిరంతర అంతరాయంతో వాహన దారు లు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతు న్నారు. కాలజ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పిన విధంగా బద్వేలు బస్తి అవుతుందో లేదో కానీ ప్రస్తుతం పట్టణం అంతా వాహనాలతో రద్దీ కావడం విశేషం. నేషనల్ హైవే అనుసం ధానం కావడంతో బద్వేల్ పట్టణం మీదుగా కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే భారీ వాహనాలు అధికంగా రవా ణా కావడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండటం తో, ప్రమాదాల సమస్యను గుర్తించిన పోలీసు అధికారులు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నందు ఇరువైపుల ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయించారు. చాలా వరకు ట్రాఫిక్ సమస్యలను నివారించ గలిగారు. అందుకు ప్రజలు వాహనదారులు పట్టణ పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు.పోలీసులు ట్రాఫిక్ అంత రాయం కలగకుండా సహకరించాలని వాహనదారులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. కొద్ది రోజులు సజావుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేశాయి. గత కొద్ది రోజులుగా ట్రాఫిక్ సిగ్నల్స్ మురా యించడంతో పనిచేయక ట్రాఫిక్ సమస్యలను అదిగమించడం లో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో నాలుగు రోడ్ల కూడలి నందు తప్ప మరిఎక్కడ ట్రాం ి.క్ సిగ్నల్స్ ఏర్పాటు చేయక పోవడంతో ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నది. పోలీస్ అధికా రులు సిగ్నల్స్ ఎన్నిసార్లు మరమ్మత్తు చేయించిన మూన్నాళ్ళ ముచ్చటగా పనిచేసే మరల పనిచే యకపోవడంతో ఇది ఏమచోద్యం అంటున్నారు. పోలీసులు ఎంత ట్రాఫిక్ నియం త్రణ చేస్తున్న ప్పటికీ పట్టణంలో ఆటోలు ఎక్కువ కావడంతో వారు ఎక్కడపడితే అక్కడ నిలబెట్ట డంతో పాటు ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీసులు సమ న్వయముతో ఆటో వాళ్లకు ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని వినయంగా చెబుతున్న పోలీ సు వారి మాటలు లెక్క చేయడం లేదు. పట్టణంలో ఎక్కువ శాతం మోటర్ బైకులు ఆటోలు ఉండడంతో వారు ఇష్టానుసారంగా వాహనాలు నడపడం ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిల పడం వల్ల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసేలా చొరవ తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# క్రీడలలో డాల్ఫిన్ డెల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## 12 మంది విద్యార్థులకు మెడల్స్



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్:రైల్వే కోడూరు మండలంలో ఇటీవల స్కూల్ గేమ్స్ నిర్వహించిన సందర్భంలో కోడూరు పట్టణానికి చెందిన డాల్ఫిన్ డెల్ పాఠశాల విద్యార్థులు 12 మందికి మెడల్స్ అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పంజం సుకుమార్ రెడ్డి వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అథ్లెటిక్ గేమ్స్ లో వీరు ప్రతిపను కనబరిచి ఇద్దరికి గోల్డ్ మెడల్స్ రాగా మిగతా వారికి మెడల్స్ అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందులో అభిషేక్, వరుణ్, రేవత్ రష్మి, శిష్యుత్తు, హాసిని, శ్వేత, సన్నిహితలకు మెడల్స్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నెలలో జరగనున్న జోనల్ స్కూల్ గేమ్స్‌కి వీరు క్రీడల లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఏటా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత తమ పాఠశాల లో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పంజం సుకుమార్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ టి, బాల కుమార్. హైస్కూల్ ఇన్చార్జి చంగయ్య. పిఈటి మనోజ్. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశం



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. మిలాడినబి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచిం చారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులు గానే పరిగణించి సకాలంలో సత్వర న్యా యం చేయడం జరుగుతుందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



పులివెందుల క్రైమ్‌మేజర్: న్యూస్ జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో భార్య పిల్లలు లేని సమయం చూసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పులివెందుల పరిధిలోని జెండా మాను వీధిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. పులివెందుల జెండా మాను వీధికి చెందిన సయ్యద్ ఖాదర్ బాషా (42 ) డ్రైవర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడం, తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఖాదర్ బాషా భార్య ఊరికి వెళ్లటంతో ఇంట్లోనే ఉన్న అతడు జీవితంపై విరక్తితో ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పిల్లలు స్కూలుకు నుంచి వచ్చి ఇంట్లోకి వెళ్లి చూసేసరికి ఉరివేసుకుని ఉన్న తండ్రిని చూసి బోరున విలపించా డు. పోలీసలు వివరాలు సేకరించి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వచ్ఛత హీసేవ కార్యక్రమం పరిసరాల పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు తాలూకా మైలవరం మండలం తలమంచి పట్నం గ్రామంలో కలెక్టర్ లోతెష్ కుమార్ ఆదేశాల మేరకు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పంచాయతీ రాజ్ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి పత్రికాముకంగా తెలియజేశారు. అనంతరం తల మంచి పట్నం హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించమని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా తలమంచి పట్నం ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, స్వయం పరిశుభ్రతను తెలియజేశారు. అనంతరం మనవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో తలమంచి పట్నం వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు .

# మహాయజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పచ్చదనంతోనే మానవ మనుగడ ముడిపడిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. మంగళవారం మదనపల్లి పట్టణం అనపగుట్ట నందు మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు.అలాగే మొక్కలు నాటి నీరుపోసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యం,ప్రకృతి వైప రీత్యాలు అధిగమించడానికి విరివిగా మొక్కలు నాటాలన్నారు.నియోజకవర్గం లో మొక్కలు నాటే కార్యక్రమం మహాయజ్ఞంలా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొ న్నారు. రోజు రోజుకి పెరిగిపోతున్న పట్టనీకరణ నేపథ్యంలో శబ్ద మరియు వాయు కాలుష్యం పెరిగిపోతు ప్రజలు అనారోగ్య పరిస్థితుల బారిన పడుతున్నారని, ఈ పరిస్థితులను అధిగమించ డానికి విరివిగా మొక్కలు నాటడమే అంతిమ పరిష్కారమన్నారు. అనంతరం టిడిపి నాయకులు డాన్స్ రెడ్డెప్ప,యర్రబల్లి వెంకట రమణ రెడ్డిలు మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాల్లో మొక్కలు విరివిగా నాటడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు ప్రజారోగ్యం మెరుగు పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల మల్లికార్జున నాయుడు, వేమయ్య, జేసిబి మధుసూదన్ రెడ్డి,జేసిబి వేణు, శ్రీరాములు, ప్రభాకర్ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గం

## ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ



పీలేరు మేజర్ న్యూస్ ప్రభుత్వ వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ విద్యను హక్కుగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు.తన బాధ్యతను మరిచి ప్రయివేటుకు వైద్యవిద్యను పట్టం కట్టడం దుర్మార్గ మని అన్నారు.కేంద్రంతో సంప్రదించి 5 కళాశాలలకు అనుమతులు తీసుకురావల్సిన ప్రభుత్వం పులివెందులకు వచ్చిన 50 సీట్లు కూడా వసతులు కల్పించలేమని రాష్ట్ర ప్రభుత్వమే ఎన్ఎంసికి లేఖ రాయ డం ఏమిటని ప్రశ్నించారు.ఒక్క పాడేరుకే 50 సీట్లు వచ్చాయని, మిగిలిన 4 కళాశాలలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్కు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఎపి ఇచ్చి ఉంటే అనుమతులు లభించి ఉండేవని అభిప్రాయపడ్డారు.దాదాపుగా 700 సీట్లను ప్రభుత్వ నిర్లక్ష్యపు చర్య వలన కోల్పోయాం అని తెలిపారు.ఇది కేవలం వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయాలనే దుర్మార్గపు అలోచల నుండి చేస్తున్న చర్యగా భావిస్తున్నామని తెలిపారు.ప్రయివేటీకరణ జరిగితే ఎంతో మంది పేద మరియు మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారు అని అన్నారు.రిజర్వేషన్ల ఊసే ఉండదని తద్వారా వెనకబడిన తరగతుల విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఉచిత వైద్య సేవలు కూడా పేద ప్రజలకు అందవని ఆవేదన వ్యక్తం చేసారు.గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన సెల్ఫైనాన్స్ పద్ధతిపైన తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రద్దు చేస్తామని కూటమి నాయకులు ప్రకటించారు అని కానీ ఇచ్చిన హామీ పైన ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చాక వాటి ఊసెత్తకపోవ డం కూటమి ప్రభుత్వపు వైఖరిగా ఉందన్నారు.వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య విద్య ప్రయివేటీకరణ ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఎంసికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రుద్ద చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరారు.మెడికల్ కళాశాల భవనాల నిర్మాణాలను వెంట నే పూర్తి చేసి,ఉచిత వైద్య విద్యను అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

# గొప్ప సంఘసంస్కర్త పెరియార్ ఈ.వి.రామస్వామి నాయకర్

**– బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి సహజీవన్ బాబు కితాబు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : తండ్రై పెరియార్ రామస్వామి నాయకర్ గొప్ప సంఘసంస్కర్త అని బీసీ చైతన్య సమితి ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సహజీవన్ బాబు కితాబునిచ్చారు.మంగళవారం పెరియర్ రామస్వామి నాయకర్ 145వ జయంతి వేడుకలను మదనపల్లె పట్టణం, సంతగేటులోని అన్నక్యాంటీన్ ఎదురుగా ఘనంగా జరుపుకున్నారు.ఇందులో పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహజీవన్ బాబు మాట్లాడుతూ అసత్యాల పేరుతో మూఢనమ్మకాలు,అరాచకాలపై తిరుగుబాటు విప్లవం పెరియార్ అని అన్నారు.సనాతన ధర్మంలోని పూజారి వ్యవస్థను,కులవ్యవస్థను,దేవాదాసి వ్యవస్థను,ఆలయ ప్రవేశ వ్యవస్థను,మత ఆచారం పేరుతో జరుగుతున్న స్త్రీ అణిచివేతను,అంటరానితనాన్ని రూపుమాపటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన యోధుడు తండ్రైపెరియార్ అని కొనియాడారు.ఇందులో భాగంగా 500 మంది ప్రజలకు టిఫిన్ (అల్పాహారం) ఏర్పాటు చేయడం జరిగింది.

# ఘనంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

సుండుపల్లి మండల కేంద్రం నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని చుండుపల్లి హైస్కూల్ విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి నాటికి భారతదేశ మంతటా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా బహిరంగ మళ విసర్జన లేకుండా చేయడమే ఉద్దేశంగా 2023వ సంవత్సరములో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారని స్వచ్ఛత హి కార్యక్రమం ద్వారా అనేక మరుగుదొడ్లు కూడా నిర్మించారని అన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త శివరామరెడ్డి. టిడిపి నాయకులు శివరాం నాయుడు. వెంకటరమణ.బిజెపిఅసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్. మండల అధ్యక్షుడు నాగరాజా. జనసేన నాయకులు రెడ్డి రాణి. రామ శ్రీనివాసులు.పంచాయతీ సిబ్బంది.మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సభలో నిర్వహణలో ప్రపంచ రికార్డు సాధించడం గర్వకారణం

**జనసేన సీనియర్ నాయకులు మచ్చా లక్ష్మీనారాయణ**



నుందువల్లి మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత అయినా పవన్ కళ్యాణ్ సారథ్యంలో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 13326 గ్రామ పంచాయతీలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహణకు గాను ప్రపంచ రికార్డు తగ్గడంతో రాజంపేట నియోజకవర్గం సుండిపల్లి మండలం జనసేన సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామసభల గాను వరల్డ్ రికార్డ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ నందు గుర్తింపు లభించడం జరిగిందని ఇందుకు సంబంధించిన రికార్డు పత్రాన్ని మెడల్ను సోమవారం రోజు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి వరల్డ్ రికార్డ్ యూనియన్ అఫీషియల్ రికార్డ్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టైలర్ క్రాఫ్ట్ అంద జేశారు. ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ నివాసంలో నిర్వ హించడం ఎంతో సంతోషమని సినిమా అయినా రాజకీయ మైనా రికార్డులు సాధించడం పవన్ కళ్యాణ్కి సాధ్యమని జనసేన నాయకులు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించ డానికి జన సైనికులు హనుమంతు కృషి చేయాలని సుండుపల్లి సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ అన్నారు.

# పాఠశాల సముదాయ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో చిట్వేల్, నాగవరం హైస్కూల్‌లలో హెడమాస్టర్‌పురుషోత్తం రెడ్డి, సుజాత, మనోహర్ బాబు ల ఆధ్వర్యంలో జరిగే పాఠశాలల సముదాయ శిక్షణను ప్రాధమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని శిక్షణ లో నేర్చుకొన్న విషయాలను పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యా శాఖాధికారులు కోదండనాయుడు, ఈశ్వరయ్య తెలియ చేశారు. మాట్లాడుతూ పాఠశాల సముదాయ శిక్షణలు పాఠశాల అన్ని రకాలుగా అభివృద్ధి చెందుటకు ఉపయోగపడుతాయి. ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ రకాల అసెస్మెంట్స్, ఫార్మాటివ్ ఎగ్జామ్స్, టోఫెల్, దీక్ష వంటి వాటిని పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయవలెను అని తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు పాఠశాలల అభివృద్ధికి చక్కని సోపానాలు అని, శిక్షణలో నేర్చుకున్న మెలుకవలు, విషయ పరిజ్ఞానంను విద్యార్థుల జ్ఞానాభి వృద్ధికి ఉపయోగ పడేలా ఉపాధ్యాయులు వ్యవహా రించాలని తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రాజేష్, విజయ లక్ష్మి, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అజ్మీర్ యాత్ర ప్రాముఖ్యమైంది

## – టిడిపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అజ్మీర్ యాత్ర ముస్లింలకు పరమ పవిత్రమైందని టిడిపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్ పేర్కొన్నారు.మంగళవారం తమ సొంత నిధులతో 13వ వార్డు నుండి ఎస్.ఏ.మస్తాన్,వార్డు ఇంఛార్జ్ నస్రీన్ తాజ్ మొత్తం 28 మందిని అజ్మీర్ యాత్రకు పంపారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సతీమణి గుల్నాజ్ బేగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్, నస్రీన్ తాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వడం శుభ పరిణామమన్నారు.ఆ అల్లా దయతో అజ్మీర్ యాత్ర సజావుగా సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఎస్.ఏ.మస్తాన్ మాట్లాడుతూ గతంలో తాము అజ్మీర్,శిరిడి వెళ్ళినప్పుడు ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే సొంత నిధులతో భక్తులను యాత్రకు పంపిస్తామని మొక్కుబడి చేసుకున్నామని, అందులో భాగంగానే రెండవ దఫా అజ్మీర్ యాత్ర బృందాన్ని పంపడం జరిగిందన్నారు.ప్రతి ఏడాది అటు అజ్మీర్,ఇటు షిరిడీలకు 100 మంది చొప్పున పంపడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాధమ్మ,పులి మహాలక్ష్మి, దాదాపీర్, షాజీద్,మునీర్ ఖాన్,అక్రమ్,నిస్సార్ అహ్మద్,ఖాజా హుస్సేన్,బావాజాన్,ఇక్బాల్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ పుట్టినరోజు వేడుకలు

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: నరేంద్ర మోడీ పుట్టిన 74వ పుట్టినరోజు సందర్భంగా ముక్కారూపేష్ రెడ్డి గార్డెన్స్ నందు ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు బిజెపి ఇంచార్జ్ గడ్డం చంగల్ రాజు చేతులమీదుగా ఎస్టి గ్రామాల ప్రజానీకానికి చీరలు లుంగీలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి ఇన్చార్జి గడ్డం చెంగల్ రాజు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే అత్యధిక జనాదరణ కలిగిన నాయకుడు ముక్కా రూపేష్ రెడ్డి బిజెపి పార్టీ బాధ్యతలు భుజాన వేసుకుని ప్రతిష్టాత్మకంగా పార్టీ కార్యకలాపాలలో ముందుకు కొనసాగడం యువతకు ఆదర్శమన్నారు పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతంగా ఎక్కువమంది సభ్యులను బిజెపిలో పార్టీ బలో పేతానికి కృషి చేయాలని రూపేష్ రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొలుపు తూరి రామసుబ్బారెడ్డి గడ్డం చెంగల్ రాజు సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి చంగల్ రెడ్డి సాయం శ్రీధర్ మండల ట్రెజరీ యువనాయకుడు ప్రశాంత్ కేశవ జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి రవీంద్ర రెడ్డి బాబు ఆచారి శీను పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండ్ : ఎంపీడీవో గంగయ్య

కలికిరి మేజర్ న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఎంపీడీవో గంగయ్య కలికిరి లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛహే సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో కలికిరి పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటువ్యాధుల భారి నుండి రక్షించుకోవాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఊరు శుభ్రంగా ఉంటుందని, ఊరు శుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, యువ నాయకులు రెడ్డి వారి యోగేష్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్: జాతీయ నులి పురుగుల దినోత్సవ సందర్భంగా 1 ఇయర్ నిండిన పిల్లల మొదలుకొని అందరూ పిల్లలకు నులిపురుగుల మాత్ర వేయడమైనది.ఈ నులిపురుగుల మాత్ర వేసుకివడం వల్ల కడుపులో వుండే నులి పురుగులు చనిపోవడం జరుగుతుంది.దీని వల్ల రక్త వృద్ధి జరుగుతుంది.పిల్లలకు ఆకలి పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిడిఓ శ్రీలత, సూపర్ వైజర్ నాగేశ్వరి, ఆశా వర్కర్ అండ్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి మత్తు వదిలితేనే యువతకి ఉజ్వల భవిష్యత్

### మునిసిపల్ కమీషనర్ రాముడు



పులివెందుల, మేజర్న్యూస్ : పులివెందుల మునిసిపల్ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నివారణ మనందరి బాధ్యత అనే కార్యక్రమం లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పిన్న వయసులో సరదాల కోసం గంజాయి లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్ధాలు అలవాటు చేసుకుని అనారోగ్యం పాలవుతు కుటుంబానికి అండగా నిలిచి దేశం కోసం సేవ చేసేలా ఎదుగుతారని ఎదురుచూసే తల్లిదండ్రులకు పెను ప్రమాదంగా మారిపోతున్నారని అలాంటి వారు గంజాయి లాంటి మత్తు వదిలి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉజ్వల భవిష్యత్ కోసం పాటుపడేలా యువత లో మార్పు రావాలని, తద్వారా తల్లి దండ్రులకు, విద్య అందించిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చి దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ,మెప్మా సిఓ గంగులయ్య, సచివాలయం సిబ్బంది, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్ధుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి

### టాలెంట్ టెస్ట్ గోడపత్రాలు విడుదల



వేంపల్లె, మేజర్న్యూస్: పాఠశాల స్థాయిలో విధ్యార్ధుల ప్రతిభ గుర్తించేందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బాల బయన్న తెలిపారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సంబంధిత గోడ పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. విధ్యార్ధులు పాఠశాల స్థాయిలో పోటీ పరిక్షల్లో పాల్గొంటే భవిష్యత్ లో పోటీ పరిక్షలపై భయం ఉండదన్నారు. 8,9,10 తరగతుల విద్యార్ధులు పోటీల్లో పాల్గొనవచ్చుని, ప్రతిభ కనబర్చిన విధ్యార్ధులు మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సారధ్యంలో వరల్డ్ రికార్డ్ సాధించడం ఆనందదాయకం

### దేరంగుల జగదీష్



యర్రగుంట్ల,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి.యం, జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ సారధ్యంలో పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహణకు గాను ప్రపంచ రికార్డ్ దక్కడంతో జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆనందం వ్యక్తం చేశారు . మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జగదీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్ సాధించిందని ఆంధ్ర ప్రదేశ్ లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలను వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించిందని ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందచేశారన్నారు. హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా వుందన్నారు.

## ఘనంగా స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత

### స్వచ్ఛ భారత్ ఏర్పాటుకు భాగస్వామ్యం కావాలి

### ఎంపిడిఓ దివిజ సంపతి



వేంపల్లె, మేజర్న్యూస్: ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం మండల వ్యాప్తంగా స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత అనే అంశంపై ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంపిడిఓ దివిజ సంపతి ఆధ్వర్యంలో సఫారి కర్మచారీలు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, నాయకులు, ప్రజలు ప్లకార్డులతో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు. స్థానిక రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పడ్డారు. అలాగే పలు వీధుల్లోని రహదారులపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వివిధ రోగాల బారిన పడకుండా, నీటి కాలుష్యం లేకుండా నియంత్రించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చుని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ఏర్పాటుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ

సింహాద్రిపురం మేజర్న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామ పంచాయితీలో స్వచ్ఛత హి సేవ 2024లి కార్యక్రమాన్ని నుంచి ర్యాలీ గా వెళ్ళి బుడ్డయపాలెం సర్కిల్లో విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ను ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోపంచాయితీ ప్రసిడెంట్ మాజి హాస్పెటల్ చేర్మెన్, పుప్పాల శ్రీధరరెడ్డి, ఎంపిడిఓ పంచాయితీ సెక్రటరీ, సింహాద్రిపురం పంచాయితీ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## పాఠశాల నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం



పోరుమామిళ్ల, మేజర్న్యూస్: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్రీయ కిశోర స్వస్థ కార్యక్రమం లో భాగంగా టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్,రంగం సముద్రం-1 లో ఉన్నటువంటి ఏపీ టీ డబ్ల్యూ పి బాలుర పాఠశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పురుగుల వల్ల కలిగే నష్టాల గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఇవి కుంకిపురుగులు, ఏలిక పాములు, నులిపురుగులు మూడు రకాలుగా ఉంటాయని, వీటిని నివారించడం కోసమే ఆల్బెండజోల్ టాబ్లెట్లను400 ఎం ఎల్ జి ప్రతి ఆరు నెలలకు ఒకసారి 0-19 వయసు గల పిల్లలకు స్కూలు, అంగన్వాడి,హైస్కూలు, కాలేజీలలో పిల్లలకు అందించడం జరుగుతుంది. దీనితోపాటు పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆహారం తీసుకునే ముందు హ్యాండ్ వాష్ పద్ధతులు తప్పనిసరిగా పాటించాలి . ఆరబయట మలవిసర్జన చేయకుండా జాగ్రత్త వహించాలి అని పిల్లలకు వివరించడం జరిగింది. దీని ద్వారా శరీరంలో హిమోగ్లోబిన్ లెవెల్స్ తగ్గి,రక్తహీనత కు గురికావడం,చదువు పైన శ్రద్ధ లోపించడం,నిరాశ నిస్రుహకు లోను కావడం జరుగుతుంది కనుక పిల్లలు ఈ నియమాలను తప్పనిసరిగా పాటించవలసినదిగా విద్యార్థులకు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో అడోలోసెంట్ హెల్త్ కౌన్సిలర్ అనిల్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపాల్ ,ఏఎన్ఎం నిర్మలలు పాల్గొనడం జరిగింది.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ ఇండ్ల ప్రారంభించిన టిడిపి శ్రేణులు



పులివెందుల మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మంజూరు అయిన హౌసింగ్ ఇండ్లను పులివెందుల టిడిపి శ్రేణుల చేతుల మీదుగా ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన అనేది సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సరసమైన గృహాలను అందించడానికి భారత ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమణారెడ్డి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , పట్టణ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మహబూబ్ బాషా, ఖాసిం వలి, రోటరీ పురం రఫీ, పైడిపాలెం రమేష్ మరికొందరు తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

## గతంలో పేదలకు భూములు ఇచ్చారు కానీ హద్దులు మరిచారు



కలసపాడు, మేజర్న్యూస్ : కలసపాడు మండలంలోని కలసపాడు, సింగరాయపల్లి, పుల్లారెడ్డిపల్లి ,తదితరు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పేద లకు దాదా పు 20 సంవత్సరాలు నాడు వన్ బీ లో భూములు ఇచ్చారు .కానీ ఇప్పటివరకు సర్వే చేసి సరిహద్దులు చూపించిన దాఖలాలు లేవని వారు ఆవేద న వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వే చేయించి, సరిహా ద్దులు చూపించి పేదలకు న్యాయం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు డి ప్రవీణ్ కుమార్ తోకలిసి తాసిల్దార్ మహబూబాషాకి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అప్పటి నుంచి చెప్పులు అడిగేలా తిరిగిన అధికారులు స్పందించ లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి న్యాయం చేయాలని లేనిచో అంచెలంచెలుగా ఆందోళన చేపడతామని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైగోపాలమ్మ వెంకటనారాయణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కళాశాల సీట్లను నిరాకరించడమేమిటి: ఎస్ఎఫ్ఐ



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందులలో ఉన్న మెడికల్ కళాశాలలో ప్రైవేట్ కరుణ చేయడం సరికాదని, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేయాలని జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు మాట్లాడుతున్న యస్ ఎఫ్ ఐ పట్టణ నాయకులు హుస్సేన్ మియా. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలలో సెల్ ఫైనాన్స్ సీట్లను రద్దు చేస్తామని తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపు రద్దు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు రద్దు చేయలేదు, అదేవిధంగా పులివెందుల కాలేజీకి వచ్చిన 50 సీట్లను కూడా వద్దంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కి లేక రాయడం దుర్మార్గమని, ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ప్రైవేటు పరం చేసేలా చర్యలు తీసుకోవడం సరైన కాదని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు, గతంలో కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తే మెడికల్ సీట్లని ఫ్రీగా ఇస్తామని చెప్పి ఇప్పుడు కళాశాలనే నడపలేమని లేఖ రాయడం చాలా దారుణమని తెలియజేశారు, ప్రైవేటీకరణ వలన పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర నష్టం జరుగుతుందని భవిష్యత్తులో పేదలకు ఉచిత వైద్య సేవలు కూడా అందవని ఆందోళన వ్యక్తం చేశారు, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పులివెందల కళాశాలలో సీట్లను సంబంధించి యన్ఎంసికి రాసిన లేఖనం వెంటనే వెనక్కి తీసుకో వాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందో ళనకు సమసిద్ధంగా ఎస్ఎఫ్ఐ నాయకులు ఉంటారని వారు తెలిపారు,ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరిబాబు,రాఘవ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రితీశ్ రెడ్డిని సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



బ్రహ్మంగారిమఠ మేజర్‌న్యూస్: బద్వేల్ మాజీ యంయల్ఏ విజయమ్మ తనయుడు రితీశ్‌రెడ్డిని సన్మానించిన బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మలినేని రామయ్య, సారె రామానాయుడు, ఆకుల వినోద్ కుమార్, రమేష్. బ్రహ్మసాగర్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమానికి విచ్చేసిన రితీశ రెడ్డి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను ఆప్యాయంగా పలకరించారు, అనంతరం ఆయనను స్థానిక నాయకులు సన్మానించడం జరిగింది.

# ప్రతి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతిని అరికట్టాలి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మండలం పొన్న తోట గ్రామంలో ప్రతి పంటలో గులాబీ రంగు పురుగు ఉధృతి ని అరికట్టడానికి మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ప్రయోజనం ఉంటుందని కెవికె, వనిపెంటి శాస్త్రవేత్త బాలకృష్ణ పత్రిక ముఖంగా తెలియ జేశారు. జమ్మలమడుగు మండలంలోని పొన్న తోటలో ప్రతి పంట సాగును ఆత్మ డి ఆర్ సి కడప వారు పరిశీలించారు. ప్రతిలో గులాబీ రంగు పురుగు నివారణలో పొలంలో ఎరుపు ఎర్రలు, క్లోరోఫాస్, కిమరి పాస్, వంటి మం దులు పిచికారి చేయడం వలన ప్రయోజనం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మ డిపి డి పద్మలత, రైతు శిక్షణా కేంద్రం ఏవో పద్మజ, ఏడీఏ ప్రొద్దుటూరు సురేష్ రెడ్డి, ఏవో చంద్రశేఖర్ రెడ్డి, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

# జోనల్ స్థాయికి ఎంపిక్కెన విద్యార్థులు

## కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తమ విధ్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి జోనల్ స్థాయికి ఎంపిక్కెనట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఖోఖో అండర్-17 నలుగురు, అండర్-14 నలుగురు, కబడ్డీ అండర్-17 ఒకరు, అండర్-14 ఇద్దరు, వాలీబాల్ అండర్-17 ముగ్గురు, అండర్-14 విభాగాల్లో ముగ్గురు ఎంపికయ్యారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రానించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపోదించుకునేందుకు క్రీడలు దోహద పడుతాయన్నారు. కరస్పాండెంట్, డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డిలు విధ్యార్థులతో పాటు పిఇటి మాస్టర్లు సోమ సుందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్‌లను అభినందించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

## చైర్ పర్సన్ మార్పూరి మేరీ



కమలాపురం మేజర్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ మార్పూరి మేరీ, ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్ భాష తెలిపారు మంగళవారం నగర పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ మార్పూరి మేరీ .జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా ప్రారంభించారు. ముందుగా నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జాకెట్లు పంపిణీ చేశారు అనంతరం గ్రామ సచివాలయం నుంచి గ్రామ చావిడి వరకు పారిశుద్ధ కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా ప్రతి ఒక్కరు వారి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇంట్లో తీసిన చెత్తను బయట పడేయకూడదని అందుకు చెత్తబుట్టలను ఉపయోగించాలన్నారు ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్త వేరువేరు గా ఉండే విధంగా చూడాలన్నారు వర్షాలు వస్తున్నాయని నీరు నిలవ లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు నీరు నిల్వ ఉంటే అందులో దోమచేరి రోగాలు వ్యాపించే అవకాశం ఉందని ఇప్పటికే టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ జ్వరాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు పారిశుద్ధ కార్మికులతో కలిపి చీపురులు చేతపట్టి వీధులను ఊడ్చి చెత్తా చెదారాన్ని తొలగించిన అధికారులు నాయకులు. ప్రతి మనిషి స్వచ్ఛభారత్ లో పాల్గొని తన ఇంటి తో పాటు తన పరిసర ప్రాంతాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలన్న సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పై దృష్టిని కేంద్రీకరించి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాది రామయ్య. ఏవి రమణ. నబి. బాబుల్. రఫీ. మేరీన్ ప్రసాద్ నగర పంచాయతీ సిబ్బంది. టిడిపి కౌన్సిలర్లు డ్వాక్రా మహిళలు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# అన్న దానం.. మహా గొప్ప కార్యం..

## పెద్ద దర్గా పీఠాధిపతి మౌలానా స్వామి



కమలాపురం, మేజర్‌న్యూస్ : అన్నదానం గొప్ప కార్యక్రమమని స్థానిక పెద్ద దర్గా పీఠాధిపతి సోదరులు మౌలానా స్వామి తెలిపారు. కుమ్మర వీధిలో వెలసిన మద్రస ఏ షహమీరియా తాళిముల్ ఖురాన్ వద్ద నౌజవాన్ కమిటీ సభ్యులు, 16వ వార్డు కౌన్సిలర్ ఖాజా హుసేన్, ఫారుక్, అయుబ్, కెప్టెన్ బాబుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మిలాదున్నబి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ఫాతెహ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని చేసుకునే మిలాదున్నబి పండుగ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దాతల సహకారంతో ఎన్నో ఏళ్లుగా ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. కాగా నిర్వాహకులు మాట్లాడుతూ తాము 35 ఏళ్ల నుంచి తమ ఆధ్వర్యంలోనే అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇన్నేళ్లు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నందకు సహకారం అందిస్తున్న దాతలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

## జాతీయ నులిపురుగుల నివారణ దినం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా జీవించాలని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు అలాగే బడికి రాని విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు మింగించడం జరిగిందని ఆయన తెలిపారు. ముద్దనూరు మండలంలోని 5667 మంది విద్యార్థులకు గాను 5425 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించి 98 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మిగిలిన రెండు శాతం ఈనెల 25వ తేదీ మాపప్ డేలో మింగించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి, సిహెచ్ఓలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు .

# ప్రధాని జన్మదిన సందర్భంగా స్వచ్ఛత సేవా కార్యక్రమం



చాపాడు, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మిపేట గ్రామంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం పల్లవోలు కాశినాయన వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంచడం జరిగినది. తర్వాత మైదుకూరు బీజేపీ కార్యా లయంలో భారతీయ జనతా పార్టీ చాపాడు మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సుబ్బారామిరెడ్డి, లింగం దిన్నె చిన్నగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య, కిసాన్ మోర్చా మండలాల ఉపాధ్యక్షులు యల్లారెడ్డి, బొగ్గుల చంద్ర ఓబుల్ రెడ్డి, చెంచుపల్లె సానేపల్లి జనార్దన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బొ గ్గుల చంద్ర ఓబుల రెడ్డిలతో పాటు మరో 30మంది రక్తదానం చేయడం జరిగినది.

# నలుగురు జూదరులు అరెస్టు

## ఎస్సై తిరుపాల్ నాయక్

వేంపల్లె మేజర్‌న్యూస్:స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని మదీనపురం శివారు ప్రాంతాల్లో నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపాల్ నాయక్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం అందిన సమాచారం మేరకు సిఐ సురేష్ రెడ్డి ఆదేశాల ప్రకారం తన సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న వారిపై దాడులు చేశామన్నారు. అనంతరం జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే రూ.3 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచామని, వీటి నుంచి దూరంగా ఉండాలని ఎస్సై హెచ్చరించారు.

# ఆర్కేవ్యాలీలో ఇంటర్నల్ హ్యాకథాన్



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్మార్ట్ ఇండియా హ్యాకథాన్- 2024 కోసం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ఈనెల 14న కంప్యూటర్ సెంటర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని డైరెక్టర్ ప్రారంభించారు. అన్ని విభాగాలకు చెందిన మొత్తం 180 మంది విద్యార్థులు 30 బృందాల్లో పాల్గొన్నారు. వివిధ సంస్థలు ఇచ్చిన 34 సమస్య ప్రకటన కోసం పనిచేశారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కి సమర్పించేందుకు ఇంటర్నల్ హ్యాకథాన్ లో మొత్తం 34 ఆలోచనలు, ప్రోటో టైప్ లు ఎంపీక చేసినట్లు జ్యూరి సభ్యులు మూల్యాంకనం చేసి ప్రకటించారు. గ్రాండ్ ఫినాలే నవంబర్ మొదటి వారంలో భారత దేశంలోని వివిధ నోడల్ ప్రదేశాల్లో నిర్వహించనున్నారు.

# దేశం గర్వించదగ్గ ప్రధాని మోదీ

## కిసాన్ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి



జమ్మలమడగు రూరల్ మేజర్‌న్యూస్: భారతదేశం గర్వించదగ్గ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని ఆయన చేసే సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చదిపిరాల్ల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు జమ్మలమడుగు పట్టణం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడప పార్లమెంటు ఎన్డీఏ కూటమి ఇన్చార్జ్ సుబ్బరామి రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేష్ రెడ్డిల ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి నాయకులు అందరూ కలిసి ప్రధాని మోడీ పుట్టినరోజు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ కేవలం భారత దేశంలోనే కాక ఇతర దేశాల నాయకులకు దిశా నిర్దేశంగా పథకాల అమలు, అభివృద్ధి పనులు చేస్తున్నారని ఇలాంటి నాయకుడు ప్రధానిగా ఉంటే దేశం అన్ని విధాలు గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆయన మరెన్నో పుట్టిన రోజులు జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, ఇన్చార్జీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రాజ్ బాగ్ సవార్ సాహెబ్ దర్గా

## దర్గా ప్రాంగణంలో ఆకతాయిల వెకిలి చేష్టలు
## పవిత్ర ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆకతాయిలు

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మండల పరిధిలోని హనుమద్గిరి (అనంతగిరి) గ్రామంలో ఉన్న హజరత్ రాజ్ బాగ్ సావార్ సాహెబ్ దర్గా భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లు తున్నదని ఇలాంటి పవిత్ర దర్గా ఆవరణంలో ఆకతాయిలు వెకిలి చేష్టలు చేస్తున్నారని ఇది చాలా తప్పు అని దర్గా ముజావర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అనంతగిరి గ్రామంలోని రాజ్ బాగ్ సవార్ సాహెబ్ దర్గా ఆవరణంలో ఆకతాయిలు మద్యం సేవించి దర్గా ఆవరణంలో చెత్తాచెదారం వ్యర్థాలు వేస్తున్నారని పవిత్ర ప్రాంగణంలో ఇలాంటి పనులు చేయడం చాలా బాధాకరం అన్నారు. అంతే కాకుండా దర్గాలో విద్యుత్ సౌకర్యార్థం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ లైన్లు కూడా కొందరు కావాలనే తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన దర్గాలో దస్తగిరి స్వామి దర్గా, రాజ్ బాగ్ సవార్ సాహెబ్ పవిత్ర సమాధి మరియు నాగుల పుట్ట ఉన్నాయని తెలిపారు. స్థానికులే కాకుండా పొద్దుటూరు, మైదుకూరు, కడప, బద్వేలు, తాడిపత్రి, అనంతపురం వంటి ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ఈ దర్గాకు భక్తులు వస్తుంటారని తెలిపారు. ఎంతోమంది భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకునేందుకు వస్తుంటారని తెలిపారు. భక్తితో కొలిచిన వారికి కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న రాజ్ బాగ్ సవార్



సాహెబ్ దర్గా అవరణం లో ఆకతాయిలు కలుషితం చేయడం, చెత్తాచెదారాలు వేయడం మద్యం సేవించడం, విద్యుత్ వైర్లు తొలగించడం వంటి పనులు చేయకుండా పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు మందలించి భద్రతా చర్యలు చేపట్టాలని ముజావర్ మహమ్మద్ రఫీ కోరారు. అంతే కాకుండా దర్గా ఆవరణంలో కుక్కలు, పందులు వంటి జంతువులు తిరగకుండా దర్గాల చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని నాగసానిపల్లె ప్రాథమిక పాఠశాల మరియు బోసిరెడ్డిపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున సార్డ్స్ (సోషల్ ఆక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) గ్రామాలయ ఆధ్వర్యంలో డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్ లో భాగంగా ఆయా ప్రాథమిక పాఠశాలల నందు గల విద్యార్దులకు డెటాల్ సబ్బులను పంపిణి చేశారు. అనంతరం డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత, ఆరోగ్యం పై దృష్టి సారించాలనీ, ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత డెటాల్ లేదా సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలి. చేతులు శుభ్ర పరచే 6 రకాల విధానాలు తెలియసేశారు. పాఠశాలలో పుట్టినరోజు జరుపుకునే ప్రతి ఒక్క విద్యార్థి కనీసం ఒక సోప్ అయినా,స్కూల్ లో ఏర్పాటు చేసిన సోప్ బ్యాంక్ లో వేసినట్లైతే, మనం ఆరోగ్యం గా ఉండడం తో పాటు,మిగతా విద్యార్థులు కూడా ఆరోగ్యంగా ఉండేవిధంగా చూసినట్టు



ఉంటుందని తెలిపారు. అనంతరం సోప్ బ్యాంక్ ఎలా తయారు చేయాలో విద్యార్థులకు తెలిజయజేశారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్ , ఉపాధ్యాయులు సుబ్బన్న, రత్న రాజు, సచివాలయం ఏ.ఎన్.ఎం రాధ మహిళా పోలీస్ సునీత, నెహ్రు యువ కేంద్రం వాలంటీర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అసోసియేషన్



అట్లూరు, మేజర్‌న్యూస్: ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదనీటి ప్రవాహానికి నిర్వాసితులైన విజయవాడలోని ప్రజలకు నిత్యావసర సరుకులను, దుస్తులను ఎపీ విఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న విఆర్ఏలు అందరూ కూడా వరద బాధితులకు ఆపన్నహస్తం అందించాలని ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు భాగస్వామ్యం అయ్యారని వరద బాధితులను తమ వంతు సాయంగా ఆదుకోవాలని ఎపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ ముందుకు రావడం ఒక మంచి పరిణామన్నారు 2 రోజులు పాటు విజయవాడ నగరంలోని బుడ మేరు, జక్కంపూడి, చెత్త పేట యార్డు. అజిత్ సింగ్ నగర్ కాలనీ. వాటర్ ట్యాంక్ కాలనీలలో 12 రకాల నిత్యావసరాల సరుకులను వరద బాధి తులకు అందజేశారు మహిళలకు దుస్తులు. వృద్ధులు, కార్మికులకు దుప్ప ట్లను పంపిణీ చేశామని ఎపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి కోడూరు పుల్లయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల నాగసుబ్బయ్య యాదవ్. షేక్ బాషా, బాణాల శ్రీనివా సులు, గుర్రాల హరికృష్ణ లక్ష్మీ నరసయ్య, రమాదేవి, సుబ్బమ్మలు పాల్గొన్నారు.

# లింగాల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ర్యాలీ

లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ లోనూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యవంతులను చేయాలని, రోడ్లపైన, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని , మురుగునీరు రోడ్లపైకి వదలరాదని , ప్లాస్టిక్ కవర్లను, బాటిల్స్ ను వాడరాదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తద్వారా వివిధ రకాల సీజనల్ వ్యాధులను రాకుండా అడ్డుకోవచ్చని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ఈనెల 17 నుండి జాతిపిత మహాత్మాగాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 వతేదీ వరకు ప్రతి గ్రామ గ్రామాన విస్తృతంగా చేపట్టి, ప్రజలను చైతన్యవంతులను చేసి, క్లీన్ లింగాల మండలాన్ని ఆవిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని లింగాల ఎంపీడీవో లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని లింగాల జిల్లాప రిషత్ హైస్కూల్ విద్యార్థులచే మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించి, లింగాల బస్టాండులో మానవహారం ఏర్పాటు చేసి, విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత , ఆరోగ్య అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు, దోమల నివారణ, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకేష్, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీఓ గంగరాజు, ఏపీఎం వీరాంజనేయులు, సిఆర్పి జయచంద్రారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి,వీఆర్వో శ్యామ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వీఆర్వోలు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# లోపట్నూతల గ్రామంలో ముగిసిన భాగవత సప్తాహం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో శ్రీ చెన్న కేశవ స్వామి ఆలయం లో ఈ నెల 11న భాగవత పఠనం మొదలు కాగా మంగళవారం చివరి రోజు కావున బావతో సప్తాహం ముగిసిందని వారు అన్నారు. ఈ భాగవత సప్తాహంలో అనంతపురం జిల్లా వాసులు మరియు వైఎస్ఆర్ జిల్లాకు చెందిన భాగవత పండితులు బావతో సతాహంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం చుట్టూ మహిళలు కలశం ఎత్తుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగే చివరగా గురిజాల గ్రామానికి చెందిన రామిరెడ్డి, రామచంద్రారెడ్డి, వారి బృందం బుర్రకథ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలవలపాటి నాగభూషణ్ రెడ్డి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఈకే వైసీ గడువు, మార్గదర్శకాలు

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి



కమలాపురం మేజర్‌న్యూస్: రైతులు ఈ కేవైసీ గడువుతో పాటు కొత్త మార్గదర్శకాలు వెలుబడాయని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు, మంగళవారం ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2024సీజన్ ఈ-పంట నమోదు, ఈకె వైసి గడువును సెప్టెంబర్ 23వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ-పంట డ్రాఫ్ట్ లిస్ట్లు, గ్రామసభ నిర్వహించడానికి 25నుంచి 27తేదీన వరకు ఈ-పంటలో వచ్చిన గ్రివియన్లను పూర్తి చేయడానికి 28, 29 తేదీలలో పూర్తి చేయడానికి, అలాగే ఈ-పంట తుది జాబితాను సెప్టెంబర్ 30న రైతుసేవా కేంద్రాలలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు..

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు మానవుల ఆరోగ్యకరమైన జీవన విధానానికి మొక్కలు నాటి రక్షించడం అత్యవ సరమం వైవియు కులసచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. విద్యాలయంలోని పర్యావరణ, జంతుశాస్త్ర విభాగాలు, జాతీయ సేవా పథకం యూనిట్ 1 2 ఆధ్వర్యంలో " తల్లి కోసం ఓ మొక్క" స్పెషల్ ప్లాంటేషన్ డ్రైవ్" కార్యక్రమం కింద మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా హాజరైన కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అంతా విభిన్న రకాలైన వృక్షజాతులతో విరాజి ల్లుతోందని అన్నారు. మొక్కలను పెంచే ఉద్యమంలో మన విశ్వవి ద్యాలయం కూడా పాల్గొనడంము సంతోషదాయకమన్నారు. వై వి యు ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ పిఓలు డాక్టర్ సుమిత్ర, డాక్టర్ ఎస్పీ వెంకటరమణ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ టీ చంద్రశేఖర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాలను పరిశీలించిన ఏడీఏ ప్రభాకర్ రెడ్డి



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పెద్దకూడాల, మురారిచింతల రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన పులివెందుల ఏ డి ఏ,ప్రభాకర్ రెడ్డి స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ తో కలిసి పరిశీలి%శీ%చడం జరిగింది. ఈ సందర్భంగా ఏ డి, మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయశాఖ ద్వారా అందుతున్న సేవలను అక్కడున్న రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు కావలసిన ఎరువులను, పంటలలో వచ్చే చీడ పీడలా గురించి తెలియచేస్తూ రైతు సేవలో ముందుండాలని సిబ్బందికి సూచించారు. అలాగే మండలంలో ఈ ఖరీఫ్ 2024 లో సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించి పంట నమోదు తప్పనిసరి చేయించుకోవాలని ఉన్నారు. అలాగే ఈ కేవైసీ కి చివరి తేది ఈ నెల 23 వరకు గడువు పెంచారాని, పెద్దకూడాల రైతు సేవ కేంద్రంలో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించి ఇప్పటి వరకు మండల%శీ%లో 6228 మంది రైతులకు 20500 ఎకరాలలో పంట నమోదు చేయడం జరిగింది అలాగే 5562 మంది రైతుల ఈ కేవైసీ చేయడం జరిగింది అని మాట్లాడారు. ఇంకా పంట నమోదు కానీ రైతులు ఎవరైనా ఉంటే పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదుతో పాటు పీకేవైసీ కూడా చేసుకోవాలని దీనికి చివరి తేది ఈ నెల 23 కాబట్టి రైతు సోదరులు గమనించి చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక, గోపి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మన కర్తవ్యం

### వరద బాధితులకు బీటెక్ రవి 10 లక్షలు విరాళం



పులివెందుల మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆపద సమయాల్లో ఉన్నవారిని ఆదుకోవడం మన కర్తవంగా భావించాలని విజయవాడలో జరిగినటువంటి వరద బాధితులకు తన వంతు సహకారంగా 10 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. వాటిలో భాగంగా విజయవాడ లోని రాష్ట్ర సచివాలయంలో విజయవాడ వరద బాధితులకు సహాయార్థం లిముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి 10 లక్షల రూపాయిలు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు నులి అందజేసిన లిపులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి తన సొంత నిధులు ఆరు లక్షలు ఇయ్యడం జరిగింది మరియు నాలుగు లక్షల రూపాయిలు పులివెందుల నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు ప్రజలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ



చాపాడు,మేజర్‌న్యూస్, మండలంలోని విశ్వనాథపురం గ్రామం లో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లు ప్రారంభించారు. వారికి టిడిపి నాయకులు అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ లకు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. విశ్వనాథపురం గ్రామంలోని సమస్యలను కొన్నింటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళగా సానుకూలంగా స్పందించి పరిష్కారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ద్వార్సల గురవిరెడ్డి,సర్పంచ్ నారాయణ రెడ్డి, సుబ్బిరెడ్డి, డాక్టర్ రాఘవ రెడ్డి, వేమారెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి- సీఐ రోషన్



కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలో ఉన్న ఆటోలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా తిరగాలని సీఐ రోషన్, ఎస్సై ప్రతాప్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరాలన్నారు. అతి వేగంగా వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దన్నారు. మైనర్లకు ఆటోలు ఇస్తే ఓనర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. సర్కిల్ ఉన్న ప్రాంతాలలో ఆటోలను ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు చాలామంది ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తున్నారని అలా చేస్తే చర్యలు తప్పమన్నారు అడ్డరోడ్డు ప్రాంతంలో ఆటోలు నడిపేప్పుడు బస్సులోకి అడ్డంగా నిలుపుతున్నారని ఫిర్యాదు వస్తున్నాయని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు ప్రయాణికులను ఎక్కించిన సమయంలో వాహనాల ముందు సభ్యుడు వెళ్లి వాహనం నిలప వద్దని అలా చేయడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు ఆటోలు నడిపే సమయంలో అధిక సౌండ్ ఉపయోగిస్తున్నారని అది చాలా తప్పు అని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు .

# అక్రమ మద్యం స్వాధీనం : ఎస్.ఐ

కమలాపురం మేజర్‌న్యూస్: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతను వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామని ఎస్సై ప్రతాపరెడ్డి తెలిపారు, మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కమలాపురం రైల్వే గేటు సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు, పోలీస్ తనిఖీ చేయగా అక్రమ మద్యం బయటపడింది అన్నారు, అక్రమ మద్యం తరలిస్తున్న కమలాపురం టౌన్ రైల్వే గేట్ వద్ద కమలాపురం టౌన్ లోని సాయ అనే యువకుడి వద్ద వద్ద 50 బాటిల్స్ (180 %ఎత్రీ% లిక్కర్ బాటిల్స్) ని స్వాదీనపరుచుకుని అతని మీద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు కమలాపురం మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం తరలించిన బెల్ట్ షాప్ నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు..